ప్రభాత సూర్య
www.suryaa.news
తెలుగు జాతీయ దిన పత్రిక
వేల రూ.5/ - పేజీలు : 8 శనివారం 31 మే 2025 సంపుటి: 01, సంచిక : 27

## బంగారం నిల్వలను పెంచిన ఆర్బీఐ

బంగారం సురక్షితమైన పెట్టుబడి ఎంపికలలో ఒకటిగా పరిగణిస్తారు. అలాగే ఇది విదేశీ మారక నిల్వలలో ముఖ్యమైన భాగం. ప్రపంచ అస్థిరతను, డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో ఆర్బీఐ బంగారంలో తన వాటాను పెంచుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ రికార్డు స్థాయిలో బంగారాన్ని కొనుగోలు చేసింది. ఆర్బీఐ వార్షిక నివేదిక ప్రకారం.. మార్చి 31, 2025 నాటికి మొత్తం 879.58 మెట్రిక్ టన్నుల బంగారం ఉంది. ఇది ఒక సంవత్సరం క్రితం 822.10 మెట్రిక్ టన్నులు. అంటే, ఖీ25లో 57.48 మెట్రిక్ టన్నుల పెరుగుదల ఉంది. ఖీ25 లో ఆర్బీఐ తన బంగారు నిల్వలను పెంచడమే కాకుండా ప్రపంచ స్థాయిలో భారతదేశ ఆర్థిక బలాన్ని కూడా బలోపేతం చేసింది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## పసలేని ఆరోపణలపై స్పందించను

- భాజపాలో భారాస విలీనమంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- అదో ఫ్యామిలీ డ్రామా.. మేం పాత్రధారులం కాదలచుకోలేదని స్పష్టీకరణ
- ప్రస్తుతం భారాసలో అధికారం, ఆస్తుల కోసం ఘర్షణ జరుగుతోందని..
- రేవంత్‌రెడ్డికి రాహుల్ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోడం తెలంగాణ ప్రజలను అవమానించినట్లే

2



## గ్రేటర్‌లో వాహనాలు 85,22,284

- బైక్‌లు 62.85 లక్షలు.. కార్లు 15.72 లక్షలు
- ఏటా భారీగా పెరుగుతున్న వ్యక్తిగత వాహనాలు
- ఉద్యోగ, ఉపాధి పనుల కోసం భారీగా పెరిగిన బైక్‌ల వినియోగం

# యువతకు వికాసం!

## యువతకు స్వయం ఉపాధి యూనిట్ల పంపిణీకి సర్కారు కసరత్తు

- జూన్ 2న ప్రారంభం కానున్న 'రాజీవ్ యువ వికాసం'
- తొలి విడత రూ.లక్ష లోపు యూనిట్లకు మంజూరు పత్రాల పంపిణీ
- నాలుగు కేటగిరీలకు గాను తొలి రెండు కేటగిరీల వారికి చాన్స్
- రూ.50 వేలు, రూ.లక్ష లోపు కేటగిరీలకు కలిపి లక్ష మంది లబ్ధిదారుల ఎంపిక
- మిగతా రెండు కేటగిరీలకు విడతల వారీగా మంజూరు పత్రాలు ఇచ్చేందుకు నిర్ణయం



సూర్య హైదరాబాద్

రాజీవ్ యువ వికాసం..రాష్ట్రంలోని యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు వీలుగా వివిధ రకాల యూనిట్లు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకం. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జూన్ 2న లక్ష మంది అర్హులకు యూనిట్ల మంజూరు పత్రాలు ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది. మొత్తం నాలుగు కేటగిరీలకు గాను తొలివిడతలో రెండు కేటగిరీలకు చెందిన లక్ష మంది లబ్ధిదారులకు, రూ.లక్ష లోపు యూనిట్లకు మంజూరు పత్రాలు - మిగతా 2లో



## పాక్‌ను చావుదెబ్బ కొట్టాం

- వారికి నిద్రలేని రాత్రులు ఎలా ఉంటాయో చూపెట్టాం
- ఇది భారత్ దేశ శత్రువులకు ఒక హెచ్చరిక లాంటిది
- మమ్మల్ని తక్కువ అంచనా వేసే వారికి కూడా ఇది ఒక గుణపాఠం
- ఆపరేషన్ సిందూర్ అనేది ఒక ఆరంభం మాత్రమే.. ఇది ఇంకా ముగిసిపోలేదు
- బ్రహ్మోస్ క్షిపణి తరహా రక్షణ వ్యవస్థ కల్గిన మనదేశ సామర్థ్యంతో పాక్‌ను చావుదెబ్బ కొట్టాం

3




## ప్రపంచ సుందరికి అందే నజరానాలు

- ఏడాదిపాటు ఉచితంగా ప్రపంచ యాత్ర
- రూ. 8.5 కోట్ల నగదు.. 1770 వజ్రాల కిరీటం
- ప్రకటనలు, సినిమాల్లో అవకాశాలు మరెన్నో.. ప్రస్తుతం పోటీలో 40 మంది
- ప్రపంచం దృష్టి అంతా హైదరాబాద్ పైనే..
- హైటెక్స్‌లో 4వేల మంది వీక్షించేలా ఏర్పాట్లు
- భారత్ గెలిస్తే అత్యధిక టైటిళ్ల విజేతగా రికార్డు
- 150కిపైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం.. నేడే మిస్ వరల్డ్ ఫైనల్

3లో

## భారత్ ఎప్పటికీ అణ్వాయుధ బ్లాక్‌మెయిల్‌కు లొంగదు



- ఉగ్రవాద సేవలను వినియోగించుకుంటున్నారో వాళ్లు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఈరోజు ప్రపంచ దేశాల సమాఖ్యలో భారతదేశం సమున్నత స్థానంలో ఉంది
- కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్

వివరాలు 3లో..



# కొత్త పార్టీ పెట్టే ఆలోచన లేదు

## పార్టీలో పదేళ్లు ఎంతో ఆవేదన అనుభవించా

- నా లేఖను బహిర్గతం చేసినవారికి అది అంతర్గత అంశమని తెలియదా?
- భాజపాతో జతకట్టే పార్టీలకు భవిష్యత్తు ఉండదు
- తెలంగాణను సాధించిన పార్టీని గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలనేది తన తాపత్రయం
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

సూర్య హైదరాబాద్

మంచిర్యాల పట్టణం, అర్బన్: భాజపాతో జతకట్టే పార్టీలకు రాజకీయంగా కొంతకాలం కలిసి వస్తుందేమో కానీ దీర్ఘకాలిక భవిష్యత్తు ఉండదని.. ఆ తర్వాత మరుగున పడటం ఖాయమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభిప్రాయపడ్డారు. ఇదే విషయాన్ని తాను కేసీఆర్‌కు చెప్పానన్నారు. పార్టీలో పదేళ్లుగా ఎన్నో ఆవేదనలను అనుభవించానని చెప్పారు. శుక్రవారం వివిధ ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంచిర్యాలకు వచ్చిన ఆమె మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. తెలంగాణను సాధించిన పార్టీని గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలనేది తన తాపత్రయం తప్పితే కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచన లేదని స్పష్టంచేశారు. 'ఏవైనా సమస్యలుంటే పార్టీలో అంతర్గతంగా చర్చించుకోవాలని.. - మిగతా 2లో




## వరికి బదులు ఆయిల్‌పామ్‌ను ప్రోత్సహించండి

- తాలు, తరుగు సమస్యలు ఉండవు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

3



## ఫాంహౌస్‌లో హరీశ్‌తో ఈటల మంతనాలెందుకు?

- కాళేశ్వరంపై వాస్తవాలు చెబుతారా? కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లాడతారా?
- అంతా కూడబలుక్కున్నట్లు మాకు సమాచారం ఉంది
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపణలు

2

## కాళేశ్వరం నివేదిక వచ్చాక... అన్నీ బయటపెడతాం

- అవినీతిపరులకు, భూ బకాసురులకు శిక్ష తప్పదు
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో మంత్రి పొంగులేటి
- కవిత సమస్య టీకప్పులో తుపాను లాంటిదని వ్యాఖ్య



సూర్య హైదరాబాద్

"కాళేశ్వరం బ్యారేజీలపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్‌లు ఇప్పటికే నివేదికలిచ్చాయి. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అందాల్సి ఉంది. భూముల వ్యవహారంలో ఫోరెన్సిక్ ఆడిటింగ్, విద్యుత్, సమాచార శాఖల్లోని భారాస అక్రమాలన్నీ కలిపి 99 అయ్యాయి. శిశుపాలుడి తప్పుల్లా కాళేశ్వరం రిపోర్టు వచ్చే సరికి వందో తప్పు అవుతుంది. ఇక చర్యలు తీసుకోవడమే మిగిలింది. నివేదికలపై మంత్రిమండలిలో చర్చించి కఠిన చర్యలు తీసుకుంటాం" అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ వాటిపై కసరత్తు చేస్తున్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ సచివాలయంలోని రెవెన్యూశాఖ కార్యాలయంలో మీడియాతో ఆయన - మిగతా 2లో

## ఈసారి ఘనంగా రాష్ట్రావతరణ వేడుకలు

పరేడ్ గ్రౌండ్‌లో ఉత్సవాలకు హాజరుకానున్న రేవంత్

3



# పసలేని ఆరోపణలపై స్పందించను

దిల్లీ

భాజపాలో భారాస విలీనానికి ప్రయత్నం జరుగుతున్నట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాంటి పసలేని ఆరోపణలపై తాను స్పందించదలచుకోలేదన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఇక్కడ తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈ అంశంపై మాట్లాడటానికి వారికున్న విశ్వసనీయత ఏంటి? ఆమె జైలుకు ఎందుకెళ్లారు? అలాంటి ఆమె చేసిన ఆరోపణలకు మేం జవాబు చెప్పాలా?" అని ప్రశ్నించారు. ప్రస్తుతం భారాసలో నడుస్తున్నది డాడీ-డాటర్, సిస్టర్-బ్రదర్ సమస్య అని, అదో ఫ్యామిలీ డ్రామా అని అభివర్ణించారు. అందులో తాము పాత్రధారులం, సూత్రధారులం కాదలచుకోలేదని స్పష్టంచేశారు. ఒక పార్టీ, కుటుంబ అంతర్గత సమస్యను తెలంగాణ ప్రజలకో, రాజకీయపార్టీలకో సంబంధించిన విషయంగానో, భాజపా వ్యతిరేక అంశంగానో చూడటంలేదన్నారు. భాజపాలో భారాస విలీనం కోసం కేసీఆర్ ఎవర్ని సంప్రదించారో కవిత తన తండ్రినే అడగాలన్నారు. ప్రస్తుతం భారాసలో అధికారం, ఆస్తుల కోసం ఘర్షణ జరుగుతోందని.. దాన్ని తెలంగాణ అంశంగా మీడియా చిత్రీకరించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఇది చాలా చిన్న అంశమని, దీనిపై స్పందించాల్సిన అవసరం లేదని తాను అన్ని పార్టీలనూ కోరుతున్నట్లు చెప్పారు. తమ పార్టీ నాయకులు కూడా




ఇలాంటి వాటిపై స్పందించాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. భారాస అన్నదే ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అని, అందులో వీరంతా డైరెక్టర్లని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డికి రాహుల్ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోడం తెలంగాణ ప్రజలను అవమానించినట్లే దిల్లీలో పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాత్రం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించినట్లేనని కిషన్‌రెడ్డి ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజీవ్‌గాంధీ ఇలాగే తెలంగాణ ప్రజలను అవమానించారని గుర్తుచేశారు.

**అయినా రాహుల్ పలుకులే పలుకుతున్న రేవంత్..**
ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడటంపై కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి దిల్లీకొచ్చి మూడురోజులు రాహుల్‌గాంధీ దర్శనం కోసం ఆపసోపాలు పడి, అవమానానికి గురై తిరిగి వెళ్లిపోయినా.. రాహుల్ మాటలను వల్లెవేస్తూ తెలంగాణ గడ్డ నుంచి భారత సైనికులను అవమానించేలా మాట్లాడటం దుర్మార్గమన్నారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో ఆర్ఆర్ఆర్(రాహుల్, రాబర్ట్‌వాద్రా, రేవంత్‌రెడ్డి)ల మాటలు ఒకేలా ఉన్నాయని దుయ్యబట్టారు. దేశ రక్షణకు సంబంధించిన కీలక అంశాల్లో బాధ్యతారహితంగా మాట్లాడే రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం ప్రజల దురదృష్టమన్నారు. బడేమియా రాహుల్‌గాంధీ మాటలకు వత్తాసుగా చోటేమియా రేవంత్‌రెడ్డి మాట్లాడటం భారత సైన్యాన్ని అవమానించడమేనన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయి ఉంటే పీఓకేని ఆక్రమించుకొనేవారన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అత్యంత హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. పీఓకే, జమ్మూకశ్మీర్‌లను ఇన్నేళ్లు రావణకాష్టంలా నడిపింది కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. కాంగ్రెస్ దేశ వ్యతిరేక వైఖరి తెలిసే మూడు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి కర్రుకాల్చి వాతపెట్టారని, రాబోయే ఎన్నికల్లో కూడా వాతపెట్టడం ఖాయమన్నారు. తెలంగాణ వ్యాప్తంగా గతంలో పాకిస్థాన్ ఐఎస్ఐ కార్యకలాపాలు జరిగేవని.. మోదీ ప్రభుత్వం వాటన్నింటినీ ధ్వంసం చేసిందని పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో భారత ప్రభుత్వం చేసిన పని కారణంగా పాకిస్థాన్ ప్రపంచ దేశాల ముందు చిప్పపట్టుకొనే పరిస్థితి వచ్చిందన్నారు.

# ప్రపంచ సుందరికి అందే నజరానాలు

హైదరాబాద్

అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రపంచ సుందరి విజేత ఎవరో నేడే తేలిపోనుంది. హైటెక్స్‌లో శనివారం సాయంత్రం 5.30 గంటలకు ప్రపంచ సుందరి పోటీల తుది ఘట్టం మొదలుకానుంది. ప్రపంచ సుందరి విజేతకు మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.8.5 కోట్లు) నగదుతోపాటు 1,770 వజ్రాలతో కూడిన తెల్ల బంగారు కిరీటం దక్కనుంది. అంతేకాదు మిస్ వరల్డ్ బ్రాండ్ అంబాసిడర్ హెూదాలో ఏడాది పాటు ప్రపంచమంతా ఉచితంగా పర్యటించే అవకాశం లభిస్తుంది. అదే సమయంలో అంతర్జాతీయ స్థాయిలో వాణిజ్య ప్రకటనలు, సినిమాల్లో అవకాశాలతో మరెన్నో నజరానాలు దక్కుతాయి.

ఎంపిక ప్రక్రియ జరిగేది ఇలా..
ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు 108 దేశాలకు చెందిన సుందరీమణులు వచ్చారు. అందులో వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల నుంచి 40 మందిని క్వార్టర్ ఫైనల్‌కు ఎంపిక చేశారు. అందులో నాలుగు విభాగాల్లో నిర్వహించిన పోటీలకు సంబంధించి ఒక్కో విభాగం నుంచి నలుగురు చొప్పున 16 మంది విజేతల పేర్లను ప్రకటించారు. అమెరికా-కరేబియన్ విభాగం నుంచి ట్రినిడాడ్-టొబాగో, మార్టినిక్, ప్యూర్టోరికో, డొమినికన్ రిపబ్లిక్ దేశాలవారు.. ఆఫ్రికా విభాగం నుంచి జాంబియా, నమీబియా, ఉగాండా, కామెరూన్‌వారు.. యూరప్ నుంచి ఎస్తోనియా, వేల్స్, ఐర్లాండ్, మోంటెనెగ్రోవారు.. ఏషియా-ఓషియానా నుంచి భారత ప్రతినిధి నందినీ గుప్తాతోపాటు తుర్కియే, థాయ్‌లాండ్, ఇండోనేషియా భామలు ఉన్నారు. మొత్తంగా తుది పోటీల్లో ఒక్కో విభాగం నుంచి 10మంది చొప్పున 40 మంది ఉంటారు. ఇప్పటికే ప్రకటించిన 16మంది పోగా.. మిగతా 24మంది వివరాలను శనివారం పోటీల ప్రారంభం ముందు ప్రకటిస్తారు. ఫ్యాషన్ షో, ఇతర పోటీల ఆధారంగా ఈ 40మంది నుంచి.. 20 మందిని ఎంపిక చేస్తారు. అంటే ఒక్కో విభాగం నుంచి సంఖ్య 5కు తగ్గుతుంది. తర్వాత ఒక్కో విభా గం నుంచి ఇద్దరు చొప్పున 8మందిని తుది పోటీకి ఎంపిక చేస్తారు. జ్యూరీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఇచ్చే సమాధానాల ఆధారంగా.. ఒక్కో విభాగం నుంచి ఒకరు ఎంపికవుతారు. వీరిలో ఒకరు ప్రపంచ సుందరిగా, మిగతా ముగ్గురు రన్నర్‌పలుగా నిలుస్తారు. గత మిస్‌వరల్డ్ విజేత చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా ఈసారి విజేతకు వజ్రాల కిరీటం పెడతారు.

**నలుగురు న్యాయనిర్ణేతలు..**
తుది పోటీలకు నలుగురు న్యాయనిర్ణేతల పేర్లను నిర్వహక సంస్థ శుక్రవారం ప్రకటించింది. వీరిలో నటుడు సోనూ సూద్, మేఘా ఇంజనీరింగ్ డైరెక్టర్ సుధారెడ్డి, మిస్ ఇంగ్లండ్-2014 విజేత కెరీనా టురెల్, మిస్ వరల్డ్ సంస్థ చైర్‌పర్సన్ జూలియా మోర్లీ ఉన్నారు. విజేత పేరును జూలియా మోర్లీ ప్రకటిస్తారు. తుదిపోటీలకు మిస్ వరల్డ్-2016 విజేత స్టెఫానీ డెల్‌వ్యాలీ, సచిన్ కుంభర్ వ్యాఖ్యాతలుగా వ్యవహరిస్తారు. బాలీవుడ్ నటులు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ తమ నృత్యంతో అలరించనున్నారు. తుది పోటీలు సాయంత్రం 5-30 గంటలకు ప్రారంభమై రాత్రి 9-30కు ముగుస్తాయి.

**భారత్ గెలిస్తే రికార్డు..**
ఈసారి పోటీల్లో భారత సుందరి నందిని గుప్తా గెలిస్తే.. ఎక్కువ సార్లు మిస్ వరల్డ్ గెలుచుకున్న దేశంగా భారత్ రికార్డు సాధిస్తుంది. 1951 నుంచి ప్రపంచ సుందరి పోటీలు జరుగుతుండగా.. భారత్, వెనెజువెలా 6సార్లు చొప్పున కిరీటం గెలుచుకున్నాయి. మన దేశం నుంచి తొలిసారి 1966లో రీటా ఫారియా ప్రపంచ సుందరి కిరీటం గెలిచారు. 1994లో ఐశ్వర్యారాయ్, 1997లో డయా నా హెడెన్, 1999లో యుక్తాముఖి, 2000లో ప్రియాంక చోప్రా, 2017లో మానుషి చిల్లర్ విజేతలుగా నిలిచారు. ఈసారి గెలిస్తే ఏడోసారి కిరీటం భారత్ సొంతమవుతుంది. అయితే ఇప్పటివరకు జరిగిన పోటీలో నందినీ గుప్తా.. ఏషియా-ఓషియానా విభాగంలో తుర్కియే, థాయ్‌లాండ్, ఇండోనేషియా భామల నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నారు. ఇక ఇప్పటివరకు యూకే 5 సార్లు, జమైకా 4, దక్షిణాఫ్రికా, యూఎసఏ, ఐస్‌లాండ్, స్వీడన్ 3సార్లు మిస్ వరల్డ్ గెలుచుకున్నాయి.

**అందరి చూపు.. హైదరాబాద్ వైపు..**
ఈనెల 10న గచ్చిబౌలిలో జరిగిన మిస్ వరల్డ్ ప్రారంభ వేడుకలు 120కిపైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారంకాగా.. శనివారం జరిగే తుది పోటీలు 150కిపైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. భారత్‌లో సోనిలివ్ చానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. ఠఠఠ. ఙ్మీఠిజిరిఝజీటటఠీచిటజూఛీ.ఛిరిఝ వెబ్‌సైట్ ద్వారా వీక్షించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 కోట్ల మంది మిస్ వరల్డ్ ప్రత్యక్ష ప్రసారాలు వీక్షిస్తారని అంచనా. తుది పోటీల కోసం హైటెక్స్‌లో 4వేల మందికి సరిప డా ఏర్పాట్లుచేశారు. సీఎం, మంత్రులు కుటుంబ సభ్యులతో హాజరుకానున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతోపాటు పారిశ్రామికవేత్తలు, సినీ ప్రముఖులకు ప్రత్యేక ఆహ్వానాలు

**వెళ్లాయి. మిస్ వరల్డ్ బ్రాండ్ అంబాసిడర్‌గా సుధారెడ్డి**
మేఘా ఇంజనీరింగ్ సంస్థ డైరెక్టర్ సుధారెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. ఆమె మిస్ వరల్డ్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని సంస్థ చైర్ పర్సన్ జూలియా మోర్లీ శుక్రవారం ప్రకటించారు. మిస్‌వరల్డ్ పోటీల్లో పాల్గొంటున్న 108మంది అందాల భామలకు సుధారెడ్డి తన నివాసంలో 'బ్యూటీ విత్ ఏ పర్పస్ గాలా'విందు ఇచ్చారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం, మహిళా సాధికారత కోసం సుధారెడ్డి తన పేరిట ఓ ఫౌండేషన్ స్థాపించి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇలా సామాజిక సేవలో నిమగ్నమైన సుధారెడ్డిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకోవడం సంతోషంగా ఉందని జూలియా మోర్లీ ప్రకటించారు. ఈనియామకం తన సేవాబాధ్యతను పెంచిందని సుధారెడ్డి అన్నారు.

# కాళేశ్వరం నివేదిక వచ్చాక... అన్నీ బయటపెడతాం

-మొదటిపేజీ తరువాయి
ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

**దయ్యాలెవరో కవితే బయటపెట్టాలి**
"భారాస, భాజపాల మధ్య మంచి దోస్తానా ఉందని కల్వకుంట్ల కవిత, భాజపా ఎమ్మెల్యేలే స్పష్టంగా చెప్పారు. కవితను కేసీఆర్ నుంచి ఎవరు దూరం చేస్తున్నారో, దయ్యాలు ఎవరో ఆమెనే చెప్పాలి. ఆమె చేసిన వ్యాఖ్యల్లో మిశ్రమ అర్థాలున్నాయి. కవిత సమస్య టీకప్పులో తుపాను లాంటిది. కవిత కాంగ్రెస్‌లోకి వచ్చే అంశంపై మాట్లాడేంత పెద్ద నాయకుడిని కాదు. భారాసను భాజపాలో విలీనం చేస్తారని ఆమె స్వయంగా వ్యాఖ్యానించారు. మా ఇంటికి ఏనాడూ ఈడీ అధికారులు రాలేదు. మా కూతురు ఇంటికి వెళ్లారు. నాకన్నా కేటీఆర్‌కే ఈడీ గురించి ఎక్కువ తెలుసు. వచ్చే మూడున్నరేళ్ల కాలం రేవంత్‌రెడ్డినే సీఎంగా ఉంటారు. కాళేశ్వరంలోని మేడిగడ్డ బ్యారేజీని బాంబులతో పేల్చేశారన్న కేటీఆర్ వ్యాఖ్యలు... తప్పు చేసి దొరికిపోయి దబాయిస్తున్నట్లుగా ఉంది. ఎల్‌అండ్‌టీ క్లీన్‌చిట్ ఇచ్చిందంటూ ఆయన చెప్పుకొంటున్నారు. అసలు ప్రధాన నిందితుల్లో ఎల్‌అండ్‌టీ ఒకటి. దాన్ని ఎవరు నడిపించారో తెలియదా? బ్యారేజీ భారాస అధికారంలో ఉన్నప్పుడే కూలింది. పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాంబులు పెట్టి ఉంటే కాంగ్రెస్ నాయకులని అప్పుడే ఎందుకు అరెస్టు చేయలేదు? ఇసుకపై బ్యారేజీలు కట్టారు. భారాస ప్రభుత్వంలో కూలింది కాబట్టి సరిపోయింది. లేదంటే నింద మాపై మోపేవారు. కాళేశ్వరం కమిషన్‌ను మేం నడిపిస్తే మొదటి



నిందితుడిగా కేసీఆర్‌నే పిలిచేవాళ్లం.

**ఎసైన్డ్ భూములపై హక్కుల కల్పన**
రాష్ట్రంలో పేదల చేతుల్లో ఉన్న ఎసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తాం. వాటిని ఎవరైనా కొనుంటే, వారు పేదలైతే వారికే హక్కులిస్తాం. పెద్దల చేతుల్లో ఉన్న భూములను మాత్రం వెనక్కి తీసుకుంటాం. భూభారతిని పైలట్ కింద అమలు చేసిన మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో 39% సాదాబైనామా సమస్యలున్నాయి. కోర్టు స్టే తొలగిపోయాక అర్హతలున్న దరఖాస్తులను పరిష్కరిస్తాం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలాంటి చోట్ల ప్రభుత్వ భూములను లీజుకు తీసుకుని గ్రానైట్ క్వారీలు ఏర్పాటు చేసుకుని భూమిపత్రాలు సృష్టించి సాదాబైనామాకు దరఖాస్తు చేశారు. ధరణిలోని భూ అక్రమాలను ఫోరెన్సిక్ ఆడిట్‌తో తేల్చేందుకు వారం రోజుల్లో సంస్థల ఎంపిక పూర్తికానుంది. భూబకాసురులకు ముహూర్తం దగ్గర పడినట్లే. జీవో 59ను అడ్డం పెట్టుకుని పుప్పాలగూడ, శేరిలింగంపల్లిలలో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములను వెయ్యి గజాలలోపు విడగొట్టి బినామీల పేరుతో క్రమబద్ధీకరణ చేయించారు. రిజిస్ట్రేషన్ల శాఖలో అనిశాకు పట్టుపడుతున్న పరిస్థితిని చూసి అనేక సందర్భాల్లో కలవర పడ్డాను. అందుకే స్లాట్ విధానం తీసుకొచ్చాం. ముమ్మందు ఆధార్‌తో అనుసంధానం చేయబోతున్నాం. దీనికి కేంద్రం నుంచి అనుమతి వచ్చింది. భాజపా నేత రఘునందన్‌రావు ఎసైన్డ్ భూముల అంశం మా దృష్టికి వచ్చింది" అని మంత్రి పొంగులేటి వివరించారు.

**మురికివాడల్లోని పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం**
రాష్ట్రంలో 2.10 లక్షల ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాం. మరో 1.05 ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయబోతున్నాం. వచ్చే ఇరవై రోజుల్లో వంద గృహ ప్రవేశాలు నిర్వహిస్తాం. గత ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలను పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలిచ్చిన 40% లబ్ధిదారుల జాబితాను పరిగణనలోకి తీసుకుంటోంది. సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ పేదల జాబితానే ఇవ్వలేదు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్‌లాంటి కోర్ అర్బన్ ప్రాంతాల్లోని మురికివాడల్లో ప్రభుత్వ స్థలాల్లో నివాసముంటున్న వారికి అక్కడే బహుళ అంతస్తులు నిర్మించి ఇస్తాం.

## కొత్త పార్టీ పెట్టే ఆలోచన లేదు

-మొదటిపేజీ తరువాయి
గీతదాటొద్దని కొంతమంది అంటున్నారు. మరి నేను రాసిన లేఖ అంతర్గతమే కదా.. దాన్ని బయటపెట్టింది ఎవరు?' అని ప్రశ్నించారు. కేసీఆర్ భోజనం చేసే సమయంలోనూ ప్రజాసమస్యలపైనే చర్చిస్తారు తప్ప కుటుంబానికి, వ్యక్తిగత అంశాలకు తావీయరని.. అందుకే లేఖలు రాస్తానని కవిత చెప్పారు. "భవిష్యత్తులో ఏం జరుగుతుందో.. 20 ఏళ్ల ముందే పసిగట్టగలను. ఎంపీగా ఉన్నప్పుడే బీసీల రిజర్వేషన్లు, మహిళా బిల్లు అంశాలను పార్లమెంటు వేదికగా లేవనెత్తాలని కేసీఆర్ దృష్టికి తీసుకొచ్చా. అప్పుడు పట్టించుకోలేదు. ఇప్పుడేమైంది.. నేను ఆలోచించినట్లుగానే జరుగుతోంది కదా.. ఒకవేళ నేను చెప్పినట్లుగా ఆనాడే రాజకీయ విధానాన్ని ప్రకటించి ఉంటే ఆ పేరు భారాసకు వచ్చేది. సింగరేణిలో, పార్టీలో కొత్త నాయకత్వానికి అవకాశం కల్పించాలని చెప్పినా పట్టించుకోలేదు. చెప్పి లాభం లేదనుకొని తెలంగాణ జాగృతిలో కొత్తతరానికి అవకాశం కల్పించాం. పార్టీని కాపాడుకోవాలనే తాపత్రయంతోనే ముందుకు వెళ్తున్నా.. నాపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారని అనుకోవడం లేదు. లిక్కర్ స్కాంలో నన్ను ఇరికించే ప్రయత్నం చేశారు. నేను నిర్దోషిని. నా లేఖతో కాంగ్రెస్, భాజపాలకు రాజకీయంగా ఎలాంటి మేలు జరగదు" అని కవిత పేర్కొన్నారు.

**కాబోయే ఎమ్మెల్యే..**
శ్రీరాంపూర్ నుంచి కారులో వస్తున్న జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్, జగిత్యాలకు చెందిన వసంతను 'కాబోయే ఎమ్మెల్యే' అని కవిత వ్యాఖ్యానించారు. భారాస నుంచా లేక కొత్త పార్టీ తరఫునా అని మీడియా ప్రశ్నించగా.. పక్కా భారాస నుంచే అని స్పష్టంచేశారు. ఆమె పర్యటనలో భారాస సభ్యులెవరూ పాల్గొనలేదు.

**మానవత్వం లేని పార్టీ భాజపా**
భాజపా మానవత్వం లేని పార్టీ అని.. ఆపరేషన్ కగార్ పేరిట మారణకాండ సృష్టించిందని కవిత మండిపడ్డారు. మంచిర్యాలలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన జర్నలిస్ట్ మునీర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆమె అక్కడే మీడియాతో మాట్లాడారు. నంబాల కేశవరావు సహా ఇతర మావోయిస్టు నేతల్ని కాల్చిచంపి.. మృతదేహాలను సైతం కుటుంబీకులకు ఇవ్వలేదని మండిపడ్డారు. సరస్వతి పుష్కరాల్లో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు ప్రొటోకాల్ పాటించకపోవటం, గతంలో యాదాద్రిలో ఉపముఖ్యమంత్రి భట్టికి అవమానం ఘటనలతో కులప్రభావం ఎక్కువగా ఉన్నట్లు బయటపడిందన్నారు. కాంగ్రెస్, భాజపా విధానాలను ఖండించాలన్నారు.

## యువతకు వికాసం!

-మొదటిపేజీ తరువాయి
ఇచ్చేందుకు సిద్ధమైంది.

**మొత్తం 16.23 లక్షల దరఖాస్తులు**
రాజీవ్ యువ వికాసం పథకం కింద వివిధ సంక్షేమ కార్పొరేషన్ల వారీగా దరఖాస్తుల స్వీకరణ మార్చి 17న ప్రారంభమైంది. ఏప్రిల్ 14వ తేదీ రాత్రి 11.59 గంటల వరకు ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తుల స్వీకరణ పూర్తి అయ్యింది. మొత్తం 16,23,764 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను నాలుగు కేటగిరీల్లో స్వీకరించారు. రూ.50 వేల లోపు పరిమితి యూనిట్లను కేటగిరీ-1గా, రూ.50 వేల నుంచి రూ.1లక్ష లోపు వాటిని కేటగిరీ-2గా, రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల పరిమితి ఉన్న యూనిట్లను కేటగిరీ-3గా, రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల మధ్య ఉన్న యూనిట్లను కేటగిరీ-4గా విభజించారు. ఈ క్రమంలోనే తొలుత కేటగిరీ-1, 2లోని అర్హులకు తొలి విడత కింద మంజూరు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**2 కేటగిరీలకు 1.32 లక్షల దరఖాస్తులే..**
తొలి రెండు కేటగిరీలకు సంబంధించి 2.81 లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం భావించినప్పటికీ.. ఈ రెండు కేటగిరీల్లో కేవలం 1.32 లక్షల దరఖాస్తులే వచ్చాయి. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసిన మండల, మున్సిపల్ స్థాయి కమిటీలు...జాబితాలను జిల్లా కలెక్టర్లకు సమర్పించాయి. కలెక్టర్ల వద్దకు చేరిన ప్రతిపాదనలను పరిశీలించిన జిల్లా స్థాయి కమిటీలు లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేశాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో ఆదివారం సాయంత్రానికి తుది జాబితాలు ఖరారు చేసి... లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించేలా కసరత్తు ముమ్మరం చేశారు. అయితే దరఖాస్తుదారుల ఆధార్, పాన్‌కార్డులు, బ్యాంకు ఖాతాల ఆధారంగా పరిశీలించి వడపోత అనంతరం తొలి విడత లక్ష మందికి అర్హత కల్పించారు. వీరికి ఈ నెల 2వ తేదీన మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు. రూ.50 వేల లోపు యూనిట్లకు పూర్తి సబ్సిడీ ఇస్తారు. రూ.లక్ష లోపు యూనిట్లకు 80 శాతం సబ్సిడీ ఇస్తారు. ఈ కేటగిరీ-2లోని దరఖాస్తుదారులు మంజూరు పత్రాలు తీసుకున్న తర్వాత బ్యాంకు నుంచి అంగీకార పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

**వారం శిక్షణ..16 కల్లా యూనిట్ల ప్రారంభం**
లబ్ధిదారులకు జూన్ 2వ తేదీ సాయంత్రం 4 గంటలకు మంజూరు పత్రాల పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తారు. క్షేత్రస్థాయిలో జూన్ 9వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ పత్రాల పంపిణీ పూర్తయ్యాక జూన్ 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులు యూనిట్లను ప్రారంభించాలి. జూన్ 16వ తేదీ నుంచి యూనిట్ల ప్రారంబోత్సవాలను నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అక్టోబర్ రెండో తేదీన గాంధీ జయంతి నాటికి యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలని కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటులో జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, జిల్లా కలెక్టర్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేసింది. కాగా, తొలుత జూన్ 2న ఒకేసారి 5 లక్షల మందికి యూనిట్ల మంజూరు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. గరిష్టంగా రూ.4 లక్షల వరకు వ్యయమయ్యే యూనిట్లు ఇవ్వాలని నిర్ణయించింది. అయితే, ప్రస్తుతం తొలి రెండు కేటగిరీలకే పరిమితమైంది. కేటగిరీ%-%3, 4లకు సంబంధించి ఇప్పటివరకు దరఖాస్తుల పరిశీలన ప్రారంభం కాలేదు. వీరికి విడతల వారీగా మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నారు.

## గ్రేటర్‌లో వాహనాలు 85,22,284

హైదరాబాద్

గ్రేటర్‌లో ద్విచక్ర వాహనాలు టాప్‌గేర్‌లో పరుగులు తీస్తున్నాయి. ఏటా లక్షలాది వాహనాలు కొత్తగా వచ్చిచేరుతున్నాయి. సామాన్య, మధ్యతరగతి వర్గాల్లో ఉద్యోగ, ఉపాధి పనులు, వ్యాపార కార్యకలాపాల్లో టూవీలర్ల వినియోగం అనూహ్యంగా పెరిగింది. ఆ తరువాత రెండోస్థానంలో వ్యక్తిగత కార్లే రయ్‌మంటూ దూసుకుపోతున్నాయి. రవాణాశాఖ తాజా గణాంకాల ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రస్తుతం అన్ని రకాల వాహనాల సంఖ్య 85,22,286కు చేరింది. ఇందులో ద్విచక్రవాహనాలు 62,85,582 ఉన్నాయి. మొత్తం వాహనాల్లో ఇంచుమించు మూడొంతులు ఇవే కావడం గమనార్హం. మధ్యతరగతి, ఉన్నతాదాయ వర్గాలు ఎక్కువగా వినియోగించే కార్లు 15,72,795కు చేరుకున్నాయి. మహానగర విస్తరణకు అనుగుణంగా ప్రజా రవాణా సదుపాయాలు విస్తరించకపోవడం వల్ల వ్యక్తిగత వాహనాల వినియోగం అనివార్యంగా మారింది. ఇదే సమయంలో సిటీబస్సుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. నాలుగేళ్ల క్రితం 3,580 బస్సులు అందుబాటులో ఉంటే ఇప్పుడు 2,500 మాత్రమే ఉన్నాయి. నిజానికి రవాణా రంగానికి చెందిన నిపుణుల అంచనాల మేరకు సుమారు 6,000 బస్సులు అందుబాటులోకి రావలసి ఉండగా అందుకు భిన్నంగా వాటి సంఖ్య తగ్గింది. మరోవైపు ప్రయాణికుల డిమాండ్ మేరకు మెట్రోరైళ్లు పెరగలేదు. కోవిడ్ నుంచి ఎంఎంటీఎస్‌ల వినియోగం కూడా తగ్గింది. ఏటా 3 లక్షలకు పైగా ద్విచక్ర వాహనాలు కొత్తగా రోడ్డెక్కుతున్నాయి. ప్రతి మనిషికి ఒక మొబైల్ ఫోన్ తప్పనిసరి అయినట్లుగానే బైక్ కూడా తప్పనిసరిగా మారిందె. 18 ఏళ్లు దాటిన యువత మొదలుకొని 65 ఏళ్లు దాటిన వయోధికుల వరకు ద్విచక్ర వాహనాలపైనే ఆధారపడి ప్రయాణం చేస్తున్నారు. మరోవైపు, ఆన్‌లైన్ కొనుగోళ్లు పెరగడంతో డెలివరీ వర్కర్ల సంఖ్య కూడా బాగా పెరిగింది. బైక్‌ట్యాక్సీ సేవలూ పెరిగాయి.

# పాక్‌ను చావుదెబ్బ కొట్టాం

కాన్పూర్

ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ కు వణుకు పుట్టించిన విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి గుర్తు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. భారత్ చేపట్టిన ఈ ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ నిద్రలేని రాత్రులు ఎలా ఉంటాయో చూపెట్టామన్నారు మోదీ. ఈ రోజు(శుక్రవారం) యూపీలోని కాన్పూర్ పర్యటనలో భాగంగా మోదీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్.. దేశ రక్షణ వ్యవస్థ ఎంత బలంగా ఉందో ప్రపంచానికి తెలిసేలా చేసింది. బ్రహ్మోస్ క్షిపణి తరహా రక్షణ వ్యవస్థ కల్గిన మనదేశ సామర్థ్యంతో పాక్ ను చావుదెబ్బ కొట్టాం. ఉగ్రవాదాన్ని అంతం చేసే లక్ష్యంతో చేపట్టిన ఈ ఆపరేషన్ సిందూర్.. పాకిస్తాన్ మూలాల్లోకి పోయి మరీ విధ్వంసం సృష్టించాం. ప్రధానంగా బ్రహ్మోస్ క్షిపణి ప్రయోగంతో పాక్ కు ఊపిరి సలపలేదు. ఇది భారత్ దేశ శత్రువులకు ఒక హెచ్చరిక లాంటిది. మమ్మల్ని తక్కువ అంచనా వేసే వారికి కూడా ఇది ఒక గుణపాఠం. ఆపరేషన్ సిందూర్ అనేది ఒక ఆరంభం మాత్రమే.. ఇది ఇంకా ముగిసిపోలేదు. దీన్ని మరిచిపోవద్దు' అంటూ ప్రధాని మోదీ హెచ్చరించారు. పాకిస్తాన్ పాత కాలంలో రాష్ట్ర, రాష్ట్రేతర సంస్థల మధ్య తేడాను చూపించే ఆట ఇకపై పనిచేయదు' అని మోదీ క్లియర్ మెసేజ్ ఇచ్చారు.



**మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..**

పాట్నా: పహల్గాం నిందితుల్ని మట్టిలో కలిపేస్తానని ఆరోజు మాట ఇచ్చా.. ఇచ్చిన మాట ప్రకారం ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదాల్ని హతమార్చాం' అని ప్రధాని మోదీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోదీ బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి బీహార్‌లో పర్యటించిన సమయంలో మీకు హామీ ఇచ్చా. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడింది. వాళ్ల వెనకున్నది ఎంతటి వారినైనా ఉపేక్షించబోనని. మీకు మాట ఇచ్చినట్లుగా ఆపరేషన్ సిందూర్‌తో పహల్గాం ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపాం. ఆ నాడు మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని బీహార్ గడ్డపై అడుగుపెట్టా. ఆపరేషన్ సిందూర్‌లో మన దళాలు నిమిషాల వ్యవధిలో మెరుపు వేగంతో వారిని అణిచేశాయి. పాక్ ఉగ్రస్థావరాల్ని నేలమట్టం చేయడమే కాదు, నిమిషాల వ్యవధిలోనే పాక్ వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేశాయి. పాకిస్తాన్‌తోపాటు ప్రపంచ దేశాలు ఆపరేషన్ సిందూర్ పవర్‌ని చూశాయి. ఉగ్రవాదంపై మా పోరు ఆగదు. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల చరిత్ర ముగిసిపోతుంది. చాలా జిల్లాలు మావోయిస్టుల ప్రభావం నుంచి బయటపడ్డాయి. ఇది నయా భారత్. ఇదే భారత్‌కు కొత్త బలం అని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేస్తాం.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత బీహార్‌లో ప్రధాని మోదీ "మిత్రులారా.. బిహార్ గడ్డపై నుంచి మొత్తం ప్రపంచానికి చెబుతున్నా. ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్నవారిని మట్టిలో కలిపేస్తాం. వాళ్లు ఎక్కడ దాగి ఉన్నా సరే గుర్తించి, బంధించి, శిక్షిస్తాం. ప్రపంచం అంచుల దాకా వారిని వేటాడుతాం. కలలో కూడా ఊహించలేని విధంగా శిక్ష విధిస్తాం. ఉగ్రవాదులెవరూ తప్పించుకోలేరు. ముష్కర మూకలను చట్టం ముందు నిలబెట్టడం తథ్యం. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం కుట్రదారుల వెన్నువిరచడం ఖాయం. శిక్ష తప్పనిసరిగా ఉంటుందన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో మన దేశమంతా ఒకే మాటపై ఉంది. మానవత్వాన్ని విశ్వసించే వారంతా మన వెంటే ఉన్నారు. ఉగ్రవాదుల హేయమైన చర్య మనసున్న ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారికి దేశమంతా మద్దతుగా నిలుస్తోంది. ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదు. ఈ ప్రతికూల సమయంలో మనకు అండగా నిలిచిన ప్రపంచ దేశాల నేతలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా" అని ప్రధాని మోదీ అన్నారు.

# వరికి బదులు ఆయిల్‌పామ్‌ను ప్రోత్సహించండి

సూర్యాపేట

రాష్ట్రంలో రైతులు వరికి బదులు ఆయిల్‌పామ్ సాగు చేసేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రోత్సహించాలని, దీనివల్ల రైతులు తాలు, తరుగు పేరుతో ఎలాంటి ఇబ్బందులు పడరని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయం, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమారెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలసి నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలు పెంచేందుకు అవకాశం ఉందన్నారు. అందులో నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఇక్కడ ఆయిపామ్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని చెప్పారు. కృష్ణాజలాలను పూర్తిగా వాడుకునేందుకు ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తామని తెలిపారు. వివిధ పథకాల అమలులో ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని, సంక్షేమానికి సంబంధించి శాసనసభ్యుల మాటే చివరి మాటగా పాటించాలని అధికారులకు సూచించారు.




**బ్యాంకర్లు సిబిల్ స్కోర్లు అడగొద్దు: మంత్రి ఉత్తమ్**

రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులను బ్యాంకర్లు సిబిల్ స్కోర్ అడగవద్దని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులకు ఆయకట్టు ప్లాన్ సంసిద్ధం చేసి ముందే ప్రకటిస్తామని, ఎస్సారెస్పీలో ఒండ్రు మట్టి తొలగింపు ప్రక్రియ మొదలైందని, రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లోనూ ఇదేవిధంగా చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాగా, ధాన్యం సేకరణలో ముందున్నామని, గత సంవత్సరంతో పోలిస్తే 20 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా కొన్నామని ఉత్తమ్ తెలిపారు.

**పజలు సంబురంగా ఉన్నారు: మంత్రి కోమటిరెడ్డి**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సన్నబియ్యం పథకంతో ప్రజలు సంబురంగా ఉన్నారన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగులకు స్వయం ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి, నల్లగొండ కలెక్టర్లు తేజస్ నందలాల్ పవార్, హనుమంతరావు, ఇలా తిపాఠి, సూర్యాపేట ఎస్పీ నరసింహ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, జయవీర్‌రెడ్డి, మందుల సామేల్, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యం పాల్గొన్నారు.

# యూపీలో దారికొస్తున్న నేరస్తుల ముఠాలు

**లక్నో :** యూపీ పోలీసులు మరోసారి నేరస్థులపై తమ వైఖరిని కఠినతరం చేశారు. గత 24 గంటల్లోనే పోలీసులు 14 ఎన్‌కౌంటర్‌లు నిర్వహించారు. వీటిలో లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన ఒక పేరు మోసిన నేరస్థుడిని పోలీసులు హతమార్చగా, మిగిలిన 13 కేసుల్లో నేరస్థులను కాళ్లపై కాల్చి పట్టుకున్నారు. పోలీసుల ఈ చర్య కారణంగా నేరస్థులలో భయాందోళనలు నెలకొన్నాయి. పరిస్థితి ఎలా ఉందంటే, పదుల సంఖ్యలో నేరస్థులు చేతులు పైకెత్తి పోలీసుల ముందు లొంగిపోయారు. లారెన్స్ గ్యాంగ్ దుండగుడు నవీన్‌ను ఉత్తరప్రదేశ్ పోలీసుల ఎస్‌టిఎఫ్, ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. నవీన్ లారెన్స్ గ్యాంగ్‌లో షార్ప్ షూటర్. అతనిపై ఢిల్లీ, యుపిలో అర డజనుకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలోనే యుపి ఎస్టీఎఫ్ కు ఒక సమాచారం అందింది. ఆపై ఢిల్లీ పోలీసులతో కలిసి ఎస్టీఎఫ్ హాపూర్ లోని కొత్వాలి ప్రాంతంలో ఈ నేరస్థుడిని చుట్టుముట్టింది. ఈ సమయంలో, నవీన్ పోలీసు బృందంపై కాల్పులు జరిపాడు. కానీ అప్పటికే అప్రమత్తమైన పోలీసు బృందం ప్రతీకారం తీర్చుకుని అతన్ని చంపింది. యుపి పోలీసులు రాజధాని లక్నో నుండి ఎన్‌కౌంటర్ ప్రారంభించారు. ఇక్కడ పోలీసులకు ఒక రహస్య నేరస్థుడు కమల్ కిషోర్ గురించి ఒక సమాచారం అందింది. అతను 5 సంవత్సరాల అమాయక బాలికపై అత్యాచారం చేసి పరారీలో ఉన్నాడు. అందించిన సమాచారం ప్రకారం, మదేగంజ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో పోలీసులు అతన్ని చుట్టుముట్టడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో, ఈ నేరస్థుడు పోలీసులపై కాల్పులు జరుపుతూ పారిపోయేందుకు యత్నించాడు. ఈ పరిస్థితిలో, పోలీసులు కూడా ప్రతీకార కాల్పులు జరిపి అతన్ని పట్టుకున్నారు. సీతాపూర్ జిల్లాలోని కామియాపూర్ నివాసి అయిన ఈ నేరస్థుడు ఇక్కడి ఆనకట్ట సమీపంలోని మురికివాడల్లో నివసిస్తున్నాడు. మరోవైపు, ఘజియాబాద్ పోలీసులు ముఖాముఖి ఎన్‌కౌంటర్‌లో పేరుమోసిన దొంగను కూడా పట్టుకున్నారు. జలౌన్ నేరస్థులలో పోలీసుల భయం కనిపించింది. ఇక్కడ కొంచ్‌లోని నవీన్ జ్యువెలర్స్ దుకాణంలో దోపిడీకి పాల్పడిన ఇద్దరు నేరస్థులను పోలీసులు చుట్టుముట్టారు. పోలీసులు ఈ నేరస్థులను లొంగిపోవాలని కోరారు. కానీ రాజేంద్ర కుష్వాహ్ కుమారుడు గోలు అలియాస్ అజయ్ కుష్వాహ్ అనే నేరస్థుడు పోలీసులపై కాల్పులు జరిపాడు. అటువంటి పరిస్థితిలో, పోలీసులు కూడా కాల్పులు జరిపారు. అయితే అజయ్ కాలిపై తూటా దిగింది. అతనిపై కాల్పులు జరపడం చూసి, అతని స్నేహితుడు రాము కుష్వాహ్ వణికిపోయాడు. అతనే చేతులు పైకెత్తి లొంగిపోయాడు. యుపి పోలీసుల అనేక ఇతర జిల్లాల్లో ఎన్‌కౌంటర్‌కు పాల్పడ్డారు. ఉన్నావ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పోలీసులు ఒక నేరస్థుడిని అరెస్టు చేశారు. అయితే మరో ఇద్దరు నేరస్థులు తప్పించుకోగలిగారు. అదేవిధంగా, బులంద్‌షహర్‌లో, 6 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని ఖుర్జా దేహత్ పోలీసులు ఎన్‌కౌంటర్ సమయంలో అరెస్టు చేశారు. బాగ్‌పత్ పోలీసులు ఇద్దరు చైన్ స్నాచర్లను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రాత్రి, ఆగ్రా పోలీసులు ఒక నేరస్థుడిని కాలిపై కాల్చి పట్టుకున్నారు. మరోవైపు, ఝాన్సీలో, మాత్ కొత్వాలి పోలీసులు రూ. 25,000 బహుమతిని ప్రకటించిన నేరస్థుడిని ఎదుర్కొన్నారు. అదే సమయంలో, బల్లియా పోలీసులు ఒక గంట వ్యవధిలో రెండు ఎన్‌కౌంటర్లలో ఇద్దరు నేరస్థులను అరెస్టు చేశారు. సహారన్‌పూర్ భట్టా మునిమ్‌ను దోచుకున్న దుండగులను ఉత్తరప్రదేశ్‌లోని షామ్లి యూనిట్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో పట్టుకున్నారు. ఇదిలా ఉండగా, ఎన్‌కౌంటర్ సమయంలో హాపూర్ పోలీసులు నలుగురు దుండగులను అరెస్టు చేశారు. నేరస్థులలో ఒకరి కాలులో బుల్లెట్ దిగింది. కాగా, మరో నేరస్థుడు కాల్చి చంపారన్న భయంతో లొంగిపోయాడు. మరోవైపు, ముజఫర్ నగర్‌లో, పోలీసులు ముగ్గురు దుండగులను కాలిపై కాల్చి అరెస్టు చేశారు. అదే క్రమంలో, లక్నోలోని అలంబాగ్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో ఒక నేరస్థుడిని అరెస్టు చేశారు.



## భారత్ ఎప్పటికీ అణ్వాయుధ బ్లాక్‌మెయిల్‌కు లొంగదు

వడోదర

భారతదేశం ఎప్పటికీ అణ్వాయుధ బెదిరింపులకు లొంగదని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. గుజరాత్‌లో వడోదరలో శుక్రవారంనాడు జరిగిన పరుల్ యునివర్శిటీ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేస్తూ, ఎవరైతే పెంచి పోషిస్తున్నారో, ఉగ్రవాద సేవలను వినియోగించుకుంటున్నారో వాళ్లు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని పరోక్షంగా పాక్ ఉగ్రవాదాన్ని ఎండగట్టారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సాయుధ బలగాలు ఇటీవల పాక్, పీఓకేలోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను అంతమ్నొందించిన నేపథ్యంలో జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. భారతదేశం అరుదైన నాగరికత కలిగిన దేశమని జైశంకర్ పేర్కొంటూ ఆ కారణంగానే ఈరోజు ప్రపంచ దేశాల సమాఖ్యలో భారతదేశం సమున్నత స్థానంలో ఉందని అన్నారు. ఇతర దేశాలతో సంబంధాలు కొందరికి ఫ్యాషన్ కావచ్చేమో కానీ, భారతదేశం మాత్రం పరస్పర విశ్వాసం ప్రాతిపదిక గానే మైత్రీ సంబంధాలను నెరుపుతుందని చెప్పారు.

## ఢిల్లీ ఉద్యోగ్ భవన్‌కు బాంబు బెదిరింపు




న్యూఢిల్లీ

ఢిల్లీలోని ఉద్యోగ్ భవన్‌కు శుక్రవారం బాంబు బెదిరింపు వచ్చింది. శక్తివంతమైన పేలుడు పదార్థాలతో దాడి జరగనుందంటూ భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శికి అడ్రస్ చేస్తూ ఈ-మెయిల్ బెదిరింపు రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం తలెత్తింది. సీఐఎస్ఎస్ బలాగాలు వెంటనే రంగంలోకి దిగాయి. ఆయా కార్యలాయాల్లోని సిబ్బందిని బయటకు పంపించి, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. అయితే ఎలాంటి అనుమానాస్పద వస్తువు కనిపించలేదు. పార్లమెంటుకు సమీపంలోని హై-సెక్యూరిటీ ప్రాంతంలో ఉద్యోగ్ భవన్ ఉంది. ఇందులో పలు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, మంత్రిత్వ శాఖ కార్యాలయాలు ఉన్నాయి. భారీ పరిశ్రమల శాఖకు సంబంధించిన నివాసాలు ఉన్నాయి. తాజాగా ఉద్యోగ్ భవన్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

**సీఎం కార్యాలయం పేల్చేస్తామని బెదిరింపులు**

కాగా, హర్యానా మఖ్యమంత్రి కార్యాలయం పేల్చేస్తామంటూ చండీగఢ్ పోలీస్ స్టేషన్‌కు శుక్రవారం ఉదయం బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో సీఎం కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద హైఅలర్ట్ ప్రకటించారు. హర్యానా సెక్రటేరియట్, సీఎం రెసిడెన్స్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తోంది. భారీగా పోలీసు బలగాలను కూడా మోహరించారు. బెదిరింపు కాల్స్ ఎక్కడ నుంచి వచ్చాయో తెలుసుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## ఫాంహౌస్‌లో హరీశ్‌తో ఈటల మంతనాలెందుకు?

హైదరాబాద్




కాళేశ్వరంపై విచారణకు రమ్మని నోటీసులు రాగానే శామీర్‌పేటలోని ఓ ఫాంహౌస్‌లో భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావుతో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ సమావేశమయ్యారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. హరీశ్‌రావుతో మంతనాలు జరిపిన ఈటల అక్కడి నుంచే కేసీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడారన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అధికార ప్రతినిధులు సంధ్యారెడ్డి, నిజాముద్దీన్, దివ్యవాణిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ "హరీశ్‌రావుతో ఈటల మంతనాలు ఎందుకు జరిపారు? గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు భారాసకు ఏటీఎంలా మారిందని మోదీ, నడ్డా ఆరోపించారు. ఇప్పుడు అదే కాళేశ్వరంపై విచారణకు రమ్మని నోటీసులు రాగానే కేసీఆర్, ఈటల పాత బంధం మళ్లీ చిగురించింది. కాళేశ్వరంపై వాస్తవాలు చెప్పి మోదీ పార్టీలోనే ఉన్నానని ఈటల చెపుతారా లేక కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లాడతారా అనేది కమిషన్ ఎదుట ఆయన చెప్పబోయేదానిని బట్టి తేటతెల్లమవుతుంది. విచారణ కమిషన్ ఎదుట అందరూ ఒకటే మాట చెప్పి బయటపడాలని కూడబలుక్కున్నారని మాకు సమాచారం ఉంది.

**భారాసలో కోవర్టులను పెట్టాల్సిన అవసరం లేదు**

భాజపా, భారాస ఒకటే అని వందలసార్లు చెప్పాం. వారికి ఉన్న లోపాయికారీ ఒప్పందాల గురించి ఎమ్మెల్సీ కవిత చెబుతున్నారు. బండి సంజయ్ బీసీ నాయకుడని కూడా చూడకుండా కేసీఆర్, కిషన్‌రెడ్డి తొలగించారు. వీరిద్దరి మైత్రి గురించి, భాజపా నాయకులు ముడుపులకు అమ్ముడుపోయారని భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ చెబుతున్నారు. ఆయన ప్రశ్నలకు కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. కేసీఆర్ కుటుంబంలో వాటాల కోసం వదిన, మరదళ్ల పంచాయితీ మొదలైంది. కేసీఆర్ రంగంలోకి దిగి వాటాలు పంచితే కుటుంబ పంచాయితీ తీరుతుంది. ప్రతి పార్టీలో ఇతర పార్టీలకు చెందిన కోవర్టులుంటారు. భారాసలో కోవర్టులను పెట్టాల్సిన అవసరం కాంగ్రెస్‌కు లేదు" అని మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు.

## ఈసారి ఘనంగా రాష్ట్రావతరణ వేడుకలు

హైదరాబాద్


రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఈసారి ఘనంగా నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపింది. జూన్ 2న హైదరాబాద్‌తో పాటు 32 జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ వేడుకను అధికారికంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించింది. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రసంగిస్తారు. జిల్లాకేంద్రాల్లో పతాకాలను ఆవిష్కరించే మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల జాబితాను ప్రభుత్వం ప్రకటించింది. కలెక్టరేట్లలో జరిగే ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారులు, మేయర్లు, డీసీసీబీ, డీసీఎంఎస‌ల చైర్‌పర్సన్లు, మునిసిపల్ చైర్‌పర్సన్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొనాలని సూచించింది. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని తెలిపింది. ఈమేరకు సీఎస్ రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కవులు, కళాకారులు, పలువురు ప్రముఖులను రాష్ట్ర ప్రభుత్వం సత్కరించనుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న ఒక్కొక్కరికీ ఫ్యూచర్ సిటీలో 300 గజాల ఇంటి స్థలంతో పాటు రూ.కోటి చొప్పున చెక్కులను అందించనుంది.

# ధూమపానం... ఆరోగ్యానికి హానికరం



సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందు వలన దీనికి 'పొగాకు' అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరెట్లు, చుట్టలు తయారు చేస్తారు. దీనిని కొన్ని రకాల తాంబూలాలలో కూడా ఉపయో గిస్తున్నారు. క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పొగాకు వాడకం మొదలైంది. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని స్థానిక తెగల వారు పొగాకును దేవుని కానుకగా పరిగణించే వారు. వేడుకల్లో పొగ తాగేవారు. పొగాకు చుట్టల నుంచి వెలువడే ధూమ మేఘాల ద్వారా తమ ప్రార్థనలు భగవంతుని చేరుకుంటాయని వారు నమ్మేవారు. యూరోపియన్లు అమెరికాలో అడుగు పెట్టడం ప్రారంభ మయ్యాక క్రీస్తుశకం 16వ శతాబ్దం నాటికి పొగాకు క్రమంగా యూరోపియన్ దేశాలకు, ఆ తర్వాత శరవేగంగా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. బ్రిటిష్ వారి ద్వారా పొగాకు భారత దేశానికి చేరుకుంది. పొగాకు పరిచయం కావడానికి ముందు భారత దేశంలో ఎక్కువగా గంజాయి తోనే పొగ తాగేవారు. ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటు లోకి వచ్చిన తొలినాళ్లలో పొగాకును ఔషధంగా పరిగణించే వారు. సిగరెట్ల కంపెనీలు వైద్యులతో వ్యాపార ప్రకటనలు ప్రచారం చేసుకునేవి. 20వ శతాబ్దిలో సగానికి సగం కాలం ఇలాగే గడిచింది. పొగాకు వల్ల క్యాన్సర్ వంటి అనర్థాలు తలెత్తు తున్నట్లు గుర్తించిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా పలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు పొగాకు వ్యతిరేక ప్రచారం ప్రారంభించాయి. పలు ప్రభుత్వాలు కూడా పొగాకు వాడకంపై ఆంక్షలు అమలులోకి తెచ్చాయి. బొలీవియా మరియు పెరూ పొగాకు జన్మస్థలంగా పరిగణించ బడతాయి. క్రిస్టోఫర్ కొలంబస్ యాత్రల ద్వారా ఐరోపాకు తీసుకు రాబడినట్లు, అలా పొగాకు సాగు క్రమంగా ఉత్తర అమెరికా, చైనా, భారతదేశం, పూర్వ యుఎస్ ఎస్ఆర్ భూభాగంలో, ట్రాన్స్కా కాసియా, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, మోల్డోవా, ఉక్రెయిన్, క్రిమియా మరియు క్రాస్నోదర్ భూభాగంలో పెంచడం క్రమానుగతంగా జరిగాయి. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31న ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. పొగాకు వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 నుంచి ఈ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల మంది పొగ తాగుతున్నారని, ఏటా పొగాకు కారణంగా 70లక్షల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. 1987లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సమావేశంలో 1988, ఏప్రిల్ 7న ధూమపాన రహిత దినోత్సవంగా పిలుపు నిచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా పొగాకు వినియోగ దారులను ఏప్రిల్ 7వ తేదీన 24 గంటలపాటు పొగాకు ఉత్పత్తులను వాడకుండా ఉండమని కోరింది. దానిని అనుసరించి 1988లో జరిగిన సమావేశంలో ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించింది. ప్రపంచం లోనే అత్యధిక శాతం కిరిబాటి దీవిలో మూడులో రెండొంతుల మంది మగవాళ్లు ధూమపానానికి అలవాటు పడ్డారు. మూడొంతుల మంది ఆడవాళ్లు కూడా పొగ తాగుతున్నారు. యూరప్‌లోని మాంటెనెగ్రో దేశంలో 46శాతం మంది ప్రజలకు పొగతాగే అలవాటుంది. గ్రీస్‌లో 50శాతం మంది మగవాళ్లు, 35శాతం మంది ఆడవాళ్లు ధూమపానం చేస్తారు. ప్రపంచం లోనే అత్యధికంగా ఈస్ట్ తైమూర్‌లో 80శాతం మంది మగవాళ్లు పొగ తాగుతారు. కానీ 6శాతం మంది ఆడవాళ్లకు మాత్రమే ఆ అలవాటుంది. రష్యాలో 15ఏళ్లు పైబడిన మగవాళ్లలో 60శాతం మంది పొగ తాగుతున్నారు. 23శాతం మంది మహిళలకు ఆ అలవాటుంది. ఇక తక్కువగా పొగ తాగేవారు ఉండే దేశాలు...ఘనా, ఇథియోపియా, నైజీరియా, ఎరిత్రియా, పనామా... ఈ ఐదు దేశాలూ అతి తక్కువగా పొగ తాగే దేశాల జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. ఆఫ్రికాలో 14శాతం మంది మాత్రమే పొగ తాగుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఇటీవలి కాలంలో అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారత దేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గినట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్లు, బీడీలు, సిగార్లు, హుక్కా వంటి ధూమపానం, గుట్కా నమలడం కోసం పొగాకును వివిధ రకాలుగా విక్రయిస్తారు. నికోటిన్ అనేది పొగాకులో ఉండే ప్రధాన విష పదార్థం. ఇది ధూమపానం వ్యసనానికి దారితీస్తుంది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరి తిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమే. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న కేన్సర్‌లు, గుండె జబ్బులు, నాన్-కమ్యూనికెబుల్ వ్యాధులు (ఎన్‌సిడిలు) వంటి దీర్ఘకాల శ్వాసకోశ వ్యాధులు ధూమపానం వలనే సంభవిస్తాయి. పొగాకు తాగేవారు శ్వాస సంబంధిత సమస్యలను కలిగి ఉంటారు ఎందుకంటే, పొగాకు ఊపిరి తిత్తులను పూర్తిగా ప్రమాదానికి గురి చేస్తుంది. అంతేకాకుండా, వీరిలో అధిక శ్లేష్మంతో కూడిన దగ్గు కూడా వస్తుంది. 80% కంటే ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ధూమపానం కారణమని తెలిందిి. సిగరెట్లలో 70కి పైగా హానికరమైన క్యాన్సర్ కలిగించే రసాయనాలు ఉంటాయి.ప్రస్తుత కో విడ్ మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో పొగ త్రాగడం చాలా వరకు తగ్గింది. పొగ తాగడం నేరుగా ఊపిరి తిత్తుల పై ప్రభావం చూపే విషయం వల్ల భయం ప్రధాన కారణం అయితే, లాక్ డౌన్ కట్టుదిట్టమైన చర్యల వల్ల షాపులు ఎక్కువ సమయం మూసి ఉండడం, ఇళ్లనుండి బయటికి వెళ్ళలేక పోవడం ధూమపానానికి ప్రతిబంధకాలుగా మారడం పొగాకు వాడకం తగ్గడానికి కొన్ని కారణాలు.

# ట్రెండ్ సెట్టర్ ఘట్టమనేని కృష్ణ



తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నటుడు కృష్ణ. నిజానికి తెలుగు చిత్రసీమలో ఆయన ఒక ట్రెండ్ సెట్టర్. నట శేఖరునిగా, సూపర్ స్టార్ గా స్వయం కృషితో తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న గొప్పతనం ఆయనది. ఎన్టీఆర్ లాగా పౌరాణికాల, ఏ ఎన్ ఆర్ లాగా సాంఘికాల, కాంతారావు లాగా జానపదాల, శోభన్ బాబు లాగా కుటుంబ కథా భరితమైన, ఉదాత్తమైన వ్యక్తిత్వం కలిగిన పాత్రలలో నటించకున్నా, చిరంజీవి లాగా నృత్యం చేయ లేక పోయినా, ఇవన్నీ పక్కన పెట్టి, మాస్ ఓరియంటెడ్, ఎంటర్టైనర్ కౌబాయ్ జేమ్స్ బాండ్ చిత్రాలలో నటించి, యువతను థియేటర్ బాట పట్టించి, ఎందరికో రోల్ మోడల్ గా నిలిచిన అసాధ్యుడు కృష్ణ. కృష్ణ సాధించింది మామూలు స్టార్ డమ్ కానే కాదు. ఒక సమయంలో ఊరూరా కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలు ఉండేవి అంటే అది సామాన్య విషయం కాదు. సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్స్ పై పట్టు ఉన్న కృష్ణ తెలుగు చిత్ర పరిశ్రమలో చేయని ప్రయోగం లేదు. తెలుగు వెండి తెరకు సరికొత్త ఒరవడులు దిద్దుతూ.. ఆయన పరిచయం చేయని కొత్త ప్రయోగం అంటే అతిశయోక్తి కాదు. కృష్ణ (ఘట్టమనేని శివరామ కృష్ణ మూర్తి) తెలుగు సినిమా నటుడు, దర్శకుడు, నిర్మాత. 1942 మే 31 న గుంటూరు జిల్లా, తెనాలి మండలం తెనాలి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలోని బుర్రిపాలెం గ్రామస్తులైన ఘట్టమనేని వీర రాఘవయ్య చౌదరి, నాగరత్న దంపతుల పెద్ద కొడుకుగా జన్మించాడు. 1964లో ప్రముఖ దర్శక నిర్మాత ఆదుర్తి సుబ్బారావు అందరూ కొత్తవాళ్ళతో తాను తీస్తున్న తేనె మనసులు కోసం కొత్త నటులు కావాలని ఇచ్చిన పత్రికా ప్రకటనకు తన ఫోటోలు పంపించి, పలు వడపోతల తర్వాత ఆదుర్తి సుబ్బారావు ద్వారా కృష్ణన ఇద్దరు కథా నాయకుల్లో ఒకడిగా ఎంపిక కాబడినాడు. అలా తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టిన కృష్ణ నట జీవితం ఉదయం, మధ్యాహ్నం మాత్రమే కాక మూడవ షిఫ్ట్ రాత్రి పది గంటల నుంచి తెల్లవారు జామున 2 గంటల వరకు ఉండేది. చివరికి నిద్ర పోతున్న సమయంలో కాస్ట్యూమ్స్ వేసుకుని పడుకుంటే నిద్రిస్తున్న సన్నివేశాలు చిత్రీకరిం చుకున్న సందర్భాలు ఉన్నాయి. 1968లో కృష్ణ నటించిన 10 సినిమాలు, 1969లో రికార్డు స్థాయిలో 19 సినిమాలు, 1970లో 16 సినిమాలు, 1971లో 11 సినిమాలు, 1972లో 18 సినిమాలు, 1973లో 15 సినిమాలు, 1974లో 13 సినిమాలు, 1975లో 8 సినిమాలు విడుదల కావడం గమనార్హం. 1972లో ఒకే ఏడాది 17 సినిమాలను విడుదల చేసి రికార్డు సృష్టించాడు. ప్రపంచం లో మరే సినీ నటుడికీ ఇలాంటి రికార్డు లేదు. తెలుగులో "తొలి జేమ్స్ బాండ్ సినిమా" (గూఢచారి 116), తొలి "కౌబాయ్ సినిమా" (మోసగాళ్ళకు మోస గాడు), తొలి "ఫుల్ స్కోప్ సినిమా" (అల్లూరి సీతారామ రాజు), "తొలి 70 ఎంఎం సినిమా" (సింహాసనం) వంటివి సూపర్ స్టార్ కృష్ణ సినిమాలే. తెలుగులో సాంతకేతికం గానూ పలు తొలి తెలుగు సినిమాలు కృష్ణవే. కొల్లేటి కాపురంతో తెలుగులో ఆర్.ఓ. సాంకేతికత పరిచయం చేశాడు. మొదటి ఓఆర్‌డబ్ల్యు కలర్ సాంకేతిక తతో తీసిన సినిమా గూడుపు ఠాణి. తొలి తెలుగు ఫ్యూజీ కలర్ చిత్రం భలే దొంగలు. తెలుగులో 70 ఎంఎం సాంకేతికత ఉపయోగించిన తొలి సినిమా సింహాసనం. సింహాసనం సినిమా స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంకేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడిన తొలి తెలుగు సినిమా. అల్లూరి సీతారామరాజు తెలుగులో ఫుల్‌స్కోప్ సినిమాల్లో మొదటిది. బాక్సాఫీస్ రికార్డుల పరంగా చూస్తే, మద్రాస్ నగరంలో వంద రోజులు పూర్తిచేసుకున్న తొలి తెలుగు చిత్రంగా చీకటి వెలుగులు, హైదరాబాద్ నగరంలో ఏడాది పాటు ఆడిన తొలి తెలుగు సినిమాగా అల్లూరి సీతారామరాజు నిలిచిపోయాయి. 1982లో భవనం వెంకట్రామ్ ప్రభుత్వం హైదరాబాద్లో పద్మాలయా సంస్థకు స్టూడియో నిర్మించు కోవడానికి జూబ్లీ హిల్స్ లో 10 ఎకరాల స్థలాన్ని ఇవ్వగా, 1983 నవంబరు 21న నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చేతుల మీదుగా పద్మాలయా స్టూడియోస్ ప్రారంభింప చేసుకుని కృష్ణ స్టూడియో యజమాని అయ్యాడు.స్వంత నిర్మాణ సంస్థ పద్మాలయా పిక్చర్స్ ద్వారా 1971లో తీసిన మోస గాళ్ళకు మోసగాడు మాత్రం భారీ విజయాన్ని, సాహసిగా కృష్ణకు పేరును తెచ్చి పెట్టింది. మోస గాళ్ళకు మోసగాడు సినమా ఆంగ్లం లోకి ట్రెజర్ హంట్ పేరిట అనువాదమై 123 దేశాల్లో విడుదలైంది, మంచి విజయాన్ని సాధించింది. కృష్ణకు 1997లో ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సాఫల్య పురస్కారం, 2003లో ఎన్టీఆర్ జాతీయ పుర స్కారం, 2008లో ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, 2009లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం వంటి గౌరవాలు లభించాయి. ఆస్ట్రేలియా ప్రభుత్వం కృష్ణను గౌరవిస్తూ ఓ పోస్టల్ స్టాంప్ కూడా విడుదల చేసింది. 1976లో కేంద్ర కార్మిక శాఖ మంత్రి కె.వి.రఘునాథ రెడ్డి చేతుల మీదుగా కృష్ణ "నటశేఖర" బిరుదును అందుకున్నాడు. 1972లో జైఆంధ్ర ఉద్యమం జరిగినప్పుడు కృష్ణ ఆ ఉద్యమానికి బహిరంగంగా మద్దతు నిచ్చాడు. 1984 అక్టోబరులో ఇందిరా గాంధీ దారుణహత్యకు గురైనప్పుడు కృష్ణ ఆమె అంత్యక్రియలకు ఢిల్లీ వెళ్ళి, రాజీవ్ గాంధీని కలవడం జరిగింది. అలా 1984లో కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 1989లో కృష్ణ కాంగ్రెస్ తరఫున ఏలూరు లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీచేసి విజయం సాధించాడు. 2009 ఎన్నికల్లో వై.ఎస్.రాజశేఖర రెడ్డి కోరక మేరకు కాంగ్రెస్ పార్టీకి కృష్ణ కుటుంబం నైతిక మద్దతు అందించింది. కరువు బాధితుల సహాయ నిధికి సినిమా తారల యాత్ర పేరుతో 1972 అక్టోబరు 28 నుంచి నవంబరు 2 వరకు విజయవాడ, తెనాలి, గుంటూరు, రాజమండ్రి, హైదరాబాద్ లలో తోటి నటీనటులు, సాంకేతిక నిపుణులను కూడగట్టి కార్యక్రమాలు నిర్వహించాడు. వచ్చిన డబ్బు సహాయ నిధికి అందిం చారు. ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు, పద్మాలయా స్టూడియో అధినేత, మాజీ ఎంపీ, సూపర్‌స్టార్ కృష్ణ (80) 2022 సంవత్సరం నవంబర్ 15న కార్డియాక్ అరెస్టుకు గురై, ఆసుపత్రికి తరలించబడి చికిత్స పొందుతూ తనువు చాలించి, ఆయన తుదిశ్వాస విడిచి, అశేష అభిమానులను శోక సంద్రంలో ముంచి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు.

# పంటల బీమాతో రైతుకు ధీమా

సాగుకు సకల కోటి కష్టాలు అన్నట్టు పొలం దున్ని విత్తనం విత్తినప్పటి నుండి కోత కోసి అమ్మేవరకు అన్నదాత అనునిత్యం ఏదో ఒక సమస్యను ఎదుర్కొవాల్సి వస్తున్నది. అందులో ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలు గురించి చెప్పాల్సిన అవసరం లేదు. మన దేశంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడి అనేక సార్లు పంటలు నష్టానికి గురై రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు ప్రతి సంవత్సరం పునరావృతం అవ్వడం వల్ల రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. మన రాష్ట్రంలో గత కొన్ని నెలల వ్యవధిలోనే అకాల వర్షాల కారణంగా లక్షల ఎకరాలలో వరి, మామిడి వంటి చేతికి వచ్చిన పంటలు దెబ్బతిని రైతులకు తీవ్రమైన ఆర్థిక నష్టానికి కారణమయ్యాయి. భారతదేశంలో 61% రైతాంగం నికర సాగు విస్తీర్ణంలో సుమారుగా 55% వర్షాధార పంటలు పండిస్తున్నారు. అందువల్ల వర్షాధార వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థ, ఆహార భద్రతకు కీలకమైనది. ప్రస్తుతం ఇది మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దాదాపు 40% వాటా కలిగి ఉంది. వర్షాధార పంటలకు ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్ర నష్టం కలుగుతున్నది. ఈ తరుణంలో ప్రకృతి వైపరీత్యాల నుండి రైతులను రక్షించడం, తదుపరి సీజన్‌కు వారి రుణ అర్హతను నిర్ధారించడం, వ్యవసాయ ఉత్పత్తి, మార్కెటింగ్ వ్యవస్థలో ప్రమాదం, దుర్బలత్వ సమస్యలను ఎదుర్కోవడానికి బహుళ విధానాలను అవలంబించాలి. అందులో పంట బీమా ప్రధానమైనది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ బీమాకు తక్కువ డిమాండ్ ఉన్న అంశం. ఎందుకంటే ప్రీమియంలు ప్రతి సంవత్సరం వసూలు చేయబడతాయి. కానీ నష్టపరిహారాలు చాలా అరుదుగా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు మాత్రమే చెల్లించబడతాయి అన్నది సాధారణ రైతు భావన. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు కొన్ని దశాబ్దాలకు పూర్వం నుంచి బీమా పథకాలను అమలు చేస్తున్నాయి. వాటిలో ద్రాక్ష రైతులకు వడగళ్ల బీమా రూపంలో మొదటి పంట బీమా కార్యక్రమం 1820లలో ఫ్రాన్స్, జర్మనీ లాంటి దేశాలలో ప్రారంభించబడ్డాయి. 1883లో అమెరికాలో పొగాకు పంట కోసం ప్రారంభమైంది. అదే విధంగా, అమెరికాలో మొట్టమొదటి బహుళ -ప్రమాద పంట బీమా (ఎంపిసిఐ) 1939లో ఫెడరల్ క్రాప్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పాటుతో ప్రారంభమైంది. మన దేశంలో ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ళు, పంటల పాక్షిక లేదా పూర్తి వైఫల్యానికి దారితీసే వ్యాధులు వంటి వివిధ ప్రమాదాల నుండి వ్యవసాయ సమాజాన్ని బీమా చేయడానికి భారత ప్రభుత్వం గత మూడు దశాబ్దాలుగా అనేక పంట బీమా పథకాలను ప్రవేశపెట్టింది. అందులో 1985లో ప్రారంభించబడిన సమగ్ర పంట బీమా పథకం (సిసిఐఎస్), దేశవ్యాప్తంగా మొట్టమొదటి పథకం. 1999లో సిసిఐఎస్ స్థానంలో జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎన్ఎఐఎస్) ప్రవేశపెట్టారు. అదే విధంగా, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల నుండి రైతులకు కలిగే నష్టాలను తగ్గించడం కోసం 2007 నుండి వాతావరణ ఆధారిత పంట భీమా పథకాన్ని (డబ్లుబిసిఐఎస్) ప్రారంభించారు. ఆ తర్వాత సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎంఎన్ఎఐఎస్) తీసుకొచ్చారు. 2013- 14లో ఎంఎన్ఎఐఎస్, డబ్లుబిసిఐఎస్‌లను విలీనంచేసి జాతీయ పంట బీమా కార్యక్రమాన్ని (ఎన్‌సిఐపి), ఎన్ఎఐఎస్ స్థానంలో ప్రవేశపెట్టి 2015- 16 వరకు కొనసాగించారు. 2016లో, ఎన్ఎఐఎస్, ఎన్‌సిఐపిల స్థానంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రస్తుతం అనేక రాష్ట్రాలలో కొనసాగుతున్నది. భారతదేశ జాతీయ పంటల బీమా పథకం అయిన ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన పథకం, రైతుల దరఖాస్తుల సంఖ్య పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద పంటల బీమా పథకం. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన %ు% పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత బీమా పథకం (ఆర్‌డబ్లుబిసిఐఎస్) 2016 -17 నుండి 2023 -24 వరకు కలిపి దేశం మొత్తం రైతు దరఖాస్తులు 63.19 కోట్లు కాగా, బీమా చేయబడిన ప్రాంతం 42.21 కోట్ల హెక్టార్లలో బీమా మొత్తం రూ. 17,29,395 కోట్లు. రాష్ట్రంలో 2022- 23లో మొత్తం రైతు దరఖాస్తులు 36.36 లక్షలు కాగా, బీమా చేయబడిన ప్రాంతం 37.83 లక్షల హెక్టార్లు, చెల్లించిన బీమా మొత్తం రూ. 25,529.70 కోట్లు. వ్యవసాయ పంటల బీమా పథకాల పనితీరు మీద భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక- 2017 ప్రకారం మన దేశంలో అమలవుతున్న పంట బీమా పథకాల అమలులో అనేక సమస్యలను ఎదురవుతున్నాయి. అందులో ప్రధానంగా పంటల దిగుబడిపై పంట కోత డేటా, పంట బీమా పథకాల మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫైడ్ ప్రాంతాలలోని అన్ని నోటిఫైడ్ పంటలకు పంట దిగుబడిని అంచనా వేయడానికి అవసరమైన సంఖ్యలో పంట కోత ప్రయోగాలను (సిసిఇ) ప్లాన్ చేసి నిర్వహించాలి. అయితే అవసరమైన దానికంటే తక్కువ పంట కోత ప్రయోగాలను (సిసిఇ) నిర్వచించబడుతున్నాయి. అదే విధంగా, ఒకే భూమిపై బహుళ రుణాలు పొందడం, రైతులు పంటల బీమా ప్రీమియం అధికంగా వున్నాయని భావిస్తున్నారు. క్లెయిమ్ పరిష్కారంలో జాప్యం వంటి అనేక సవాళ్లుగా కొనసాగుతున్నాయి. అంతేకాకుండా, పథకం బీమా చేయబడిన ప్రాంతం విత్తిన విస్తీర్ణం కంటే ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయ ఉత్పత్తి, పంట నష్టం, వాతావరణ సమాచారం, పంట ప్రమాద దుర్బలత్వ సూచిక, వాతావరణ ఆధారిత పంట బీమా నమూనాలను అనుసంధానించడం వల్ల అర్హులైన వారందరికీ సరైన సమయంలో పంట బీమాను అందించవచ్చు. అందుకుగాను ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో ఉపగ్రహ చిత్రాలు, డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనం, రిమోట్ సెన్సింగ్ వంటి మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సకాలంలో, పారదర్శకంగా నష్టం అంచనా వేయడంతోపాటు ఆమోదయోగ్యమైన క్లెయిమ్‌లను సకాలంలో పరిష్కారం కోసం వైఇఎస్‌టిఇసిహెచ్ (టెక్నాలజీ ఆధారిత దిగుబడి అంచనా వ్యవస్థ) 2023 నుండి ప్రవేశపెట్టబడింది. జాతీయ పంట బీమా పోర్టల్, బీమా కంపెనీలు పంట దిగుబడి డేటా/ పంట కోత ప్రయోగాలు, రాష్ట్ర భూమి రికార్డులను లాంటి మొదలగు సమాచారాన్ని ఇవ్వవడానికి సిసిఇ -అగ్రియాప్ రూపొందించింది. అదే విధంగా, కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించడం కోసం వాతావరణ సమాచారం, నెట్‌వర్క్ డేటా సిస్టమ్స్ (డబ్లుఐఎన్‌డిఎస్) బ్లాక్ స్థాయిలో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు (ఎడబ్లుఎస్), పంచాయతీ స్థాయిలో ఆటోమేటిక్ రెయిన్ గేజ్‌లు (ఎఆర్‌జిఎస్) ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ప్రస్తుతం ఉపయోగించే రిమోట్ సెన్సింగ్, డ్రోన్లు, స్మార్ట్ ఫోన్లు వంటి సాంకేతిక పరిజ్ఞానాలు బీమా చేయబడిన ప్రాంతం, నష్టాల స్థాయి అంచనాలను నిర్వహిస్తున్నప్పటికీ అది ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. ఈ తరుణంలో దేశవ్యాప్తంగా ప్రాంతాలవారీగా సంబంధిత ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాలను అంచనా వేయడానికి నూతన సాంకేతిక విధానాలు ఉపయోగించి పంట నష్టాలను ప్రభుత్వ, స్వతంత్ర ఏజెన్సీల ద్వారా కచ్చితంగా అంచనా వేయాలి. అదే విధంగా బీమా చేయబడిన రైతులు, పంట నష్టాల వివరాలను సమగ్ర సమాచారాన్ని నిర్వహించాలి. అంతేకాకుండా బీమా పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంట బీమా పథకాల కిందకు పెద్ద సంఖ్యలో రైతులను తీసుకురావాలి. అందుకు ప్రభుత్వాలు తక్కువ ప్రీమియర్లతో పంటల బీమా పథకాలను రైతుల ముందుకు తెచ్చి పంట బీమాలకు సంబంధించిన వివరాలను విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం వల్ల రైతు సోదరులు పంట నష్టాల వల్ల కలిగే ఆర్థిక నష్టాలను పంటల బీమా రూపంలో పొంది ధీమాగా ఉండగలరు

# ఖమ్మంలో అంగరంగ వైభవంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు





ఖమ్మం (సూర్య ప్రతినిధి)

తెలుగు రాష్ట్రాలలో వినూత్న ఆలోచనలు, ప్రజల పట్ల మమకారం, నిస్వార్థమైన సేవలతో పేరుపొందిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఈసారి అత్యంత ఘనంగా హృద్యంగా నిర్వహించ బడ్డాయి. ప్రజా హితాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక సామాజిక కార్యక్రమాలకు నేతృత్వం వహిస్తూ, నిరంతర ప్రజాసేవలో తలమునకలుగా ఉన్న డాక్టర్ పులిపాటి ప్రసాద్, రాజకీయ వర్గాల్లోనూ, సామాజిక కార్యకర్త ల్లోనూ అపారమైన అభిమానాన్ని సంపాదించుకు న్నారు. మొన్నటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కాలం నుంచి నేటి ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి వరకు ప్రభుత్వాల్లో మార్పులు వచ్చినా, ఆయన్ను ఆదరించే తత్వం మారలేదు. అందరి మిత్రుడిగా, అజాతశత్రువుగా, మానవతావాదిగా ఆయన గుర్తింపు పొందారు. ఈ జన్మదిన మహోత్సవానికి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు ప్రముఖులు కొండబాల కోటేశ్వరరావు, చిన్నికృష్ణారావు, పసుమర్తి చంద్రరావు, నిరంజన్ రెడ్డి, కాటం రమేష్, శ్రీనివాస




రావు దీపక్ చౌదరి ఎం.ఇ. రావు దోకుపర్తి సుబ్బారావు అడ్వకేట్ శ్రీనివాస రావు ఖదీర్, పద్మజా రెడ్డి మండడపు శ్రీనివాస రావు, ఖాసీం షేక్, కొత్త వెంకటేశ్వర రావు, కౌన్సిలర్ రామ్మోహన్ వజినేపల్లి శ్రీనివాస రావు తట్టి నెహ్రూ గౌడ్, మేళ్లచెరువు వెంకటేశ్వర్లు పాల్వంచ రామారావు తదితరులు ఈ వేడుకకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. అతిథులంతా డాక్టర్ పులిపాటి సేవలను కొనియాడుతూ ఆయన ఆరోగ్యం, ఆయుష్షు మరింత వృద్ధించాలంటూ కోరుకున్నారు. వేడుక అనంతరం ఆయన అభిమానులతో కలసి కేక్ కట్ చేశారు శుభాకాంక్షల వర్షం కురిసింది.

# నకిలీ పత్తి విత్తనాల తయారీ కేంద్రంపై పోలీసుల దాడులు





- 14 లక్షల విలువ చేసే 560 కేజీల నకిలీ విత్తనాలు పట్టివేత
- తొమ్మిది మంది అరెస్ట్
- నకిలీ విత్తనాల కట్టడికి టాస్క్ ఫోర్స్ బృందాలు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం( సూర్య ప్రతినిధి)

కుటీర పరిశ్రమలాగా నకిలీ ప్రత్తి విత్తనములు తయారు చేస్తున్న స్థావరంపై పోలీసులు దాడి మూడు వేర్వేరు కేసుల్లో 14 లక్షల విలువ చేసే 560 కేజీల నకిలీ విత్తనాలు పట్టుకున్నారని తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు విచారణ కొనసాగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ముఖ్యంగా రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటించాలని తక్కువ ధరలకు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.

**కేసు వివరాలు**

ఈ నెల 28న ఉదయం ఏన్కూర్ పోలీస్ మరియు వ్యవసాయ అధికారుల ఉమ్మడి తనిఖీలలో భాగంగా ఏనుకూరు గ్రామానికి చెందిన గాజుల నరసింహారావు వయసు 49 సంవత్సరాలు అనే వ్యక్తి కొద్దిమంది రైతులకు అనుమతిలేని పత్తి విత్తనాలను అమ్ముతున్నాడని సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా అతని వద్ద 450 గ్రాములు బరువు గల అడ్వాన్స్ 555 పేర్లతో ఉమ్మడి పత్తి విత్తనాల ప్యాకెట్లు దొరకగా సీజ్ చేయడం జరిగింది. ఎస్సై కల్లూరు డి హరిత కల్లూరు తో ఒక టీం ఏర్పాటు చేసి తదుపరి విచారణ చేయగా ఇట్టి పత్తి విత్తనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మైలవరం మండలానికి చెందిన చంద్రుగూడెం గ్రామానికి చెందిన శాలివాహన అనే వ్యక్తి వద్ద నుండి కిలో 450 గ్రాముల ప్యాకెట్లను 400 రూపాయలకు కొనుక్కొచ్చి ఇక్కడ 1,200 రూపాయలకు అమ్ముతున్నాడని విచారణలో వెలుగులోనికి వచ్చింది. ఇట్టి విషయం పైన గౌరవ సిపి ఖమ్మం ఆదేశం ప్రకారం శ్రీమతి డి హరిత ఎస్సై కల్లూరు ఆధ్వర్యంలో ఒక టీం ఏర్పాటు చేసి మైలవరం మండలం చంద్రు గూడెం గ్రామానికి చెందిన శాలివాహన సన్నాఫ్ ఎల్లయ్య ఆర్ఓ చంద్రు గూడెం ఇంటి వద్ద ఒక కుటీర పరిశ్రమలాగా నకిలీ పత్తి విత్తనాలు తయారు చేస్తున్నట్టుగా గుర్తించడం జరిగింది. అతను కర్ణాటక నుండి ప్రతి విత్తనాలు మరియు వాటిని ట్యాగ్ చేయడానికి ప్రింటెడ్ అడ్వాన్స్ ట్రిబుల్ ఫై నెంబర్ గల కవర్తో ఉన్న ప్యాకెట్స్ తో తీసుకొచ్చి తన ఇట్టిపతి విత్తనాలను రైజోబెల్ మిశ్రమాన్ని కలిపి ఆరబెట్టి ఇట్టిపత్తి విత్తనాలను ప్యాకెట్లలో నింపి సీల్ చేసి గాజుల నరసింహారావు మరి కొంతమంది ఏజెంట్ల ద్వారా రైతులకు అధిక దిగుబడి వస్తుందని అలాగే కలుపమందు వలన ఇబ్బంది ఉండదని నమ్మించి ఒక్కొక్క ప్యాకెట్ 1,200 రూపాయలకు రైతులకు అమ్ముతున్నాడని తెలిసింది. అతని ఇంటి వద్ద నుండి ఒక క్వింటా రైజోబెల్ మిశ్రమం కలిపి పెట్టి ప్యాక్ చేయన్ని పత్తి విత్తనాలు 450 గ్రాములు బరువు కలిగి అరుణోదయ లేబల్ తో ఉన్న (272) పత్తి విత్తన ప్యాకెట్లను అలాగే ప్యాకెట్ సీల్ చేయడానికి వాడే (2) మిషన్లు ఒక వేయింగ్ మిషన్ ప్రత్తి విత్తనములు పక్క చేయుటకు అరుణోదయ లేబల్ తో ఉన్న సుమారు (400) ఖాళీ పాక్కెట్లు మరియు రెండు లీటర్ల రైజోబెన్ మిశ్రమమును సీజ్ చేయడం జరిగింది. మరో కేసులో రేపల్లెవాడ గ్రామ శివారున నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని సమాచారం మేరకు వెనిగండ్ల శ్రీహర్రావు అనే వ్యక్తి యొక్క వ్యవసాయ భూమిలో తనిఖీలు నిర్వహించగా అక్కడ (210) ఒక కేజీ ప్యాకెట్లలో ఉన్న నకిలీ పత్తి విత్తనాలను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగినది. తదుపరి వెనిగండ్ల శ్రీధర్ రావు ఇచ్చిన సమాచారం మేరకు అతని అనుచరుడైన ఇమ్మినేని కిషోర్ ఏన్కూర్ ఇంటి వద్ద తనిఖీ చేయగా సుమారు 120 కిలోల పత్తి విత్తనాలు లభించినాయి. అలాగే పత్తి విత్తనాలు తయారు చేయడానికి ఉపయోగిస్తున్న రైజోబిన్ కెమికల్ మరియు వేయింగ్ మిషన్ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వెనిగండ్ల శ్రీహర్రావు గత కొంతకాలంగా బాపట్ల జిల్లాలో ఉన్న తన బంధువైన లక్ష్మీనారాయణ ద్వారా కిలో 800/- రూపాయాలకి నకిలీ మరియు ఎటువంటి అనుమతి లేని విత్తనాలు తెప్పిస్తూ ఏనుకూరు మండల రైతులకు అధిక దిగుబడి వస్తున్న వంగడాలని నమ్మించి కిలో రూ 2,600/- రూపాయలకు అమ్ముచు లాభాలు గడిస్తున్నాడని విచారణలో తెలిసినది. నిన్న 9 గంటల సమయంలో ఎస్సై ఏన్కూరు కి వచ్చిన సమాచారం మేరకు ఏన్కూరు గ్రామంలో పోలేటి కోటేశ్వరరావు ఇంటి వద్ద తనిఖీ చేయగా అతని వద్ద నకిలీ ప్రతి విత్తనాల ప్యాకెట్ (20) ప్యాకెట్లు లభ్యమైనది. అతనిని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలి జిల్లా నుండి తీసుకొచ్చి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రత్తి విత్తనాలను అమ్ముతున్నాడని తెలిసింది.

నిందుతులు

ఏ -1 వెనిగండ్ల శ్రీహరి రావు,

ఏ 2: ఉమ్మనేని నరేష్ (ఏనుకూరు)ఏ3 అన్నెం లక్ష్మీనారాయణ( భీమవరం) ఏ4 గూగులోతు గోపి, ఏ5 వరదబోయిన రమేష్(రేపల్లెవాడ)ఏ6 తాంబళ్ళ నవీన్, ఏ 7: దొంతబోయిన రమేష్ తీసుకున్నారు. ఈ మీడియా సమావేశం లో కల్లూరు ఏసీపీ రఘు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం ఎస్సై రఫి ఎస్సై హరిత పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపూర్, మే 30( సూర్య ప్రతినిధి):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సాగర్ల యాదయ్య- ప్రమీల దంపతుల కుమార్తె నవల - వినోద్ కుమార్ యాదవ్ దంపతుల వివాహము లక్కారం ఎస్ఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, చిలువేరు అంజయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, మారగోని శంకర్ గౌడ్, కొండ నవీన్ గౌడ్, బద్దుల మురళి యాదవ్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : బత్తుల సోమయ్య



ఖమ్మం( సూర్య ప్రతినిధి)

తెలంగాణ ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ లో పాలన అధికారి అరుణ కుమారి కి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య అద్వీరంలో ఉద్యమకారులు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా బత్తుల సోమయ్య మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ యస్ పాలన లో ఉద్యమకారుల ఆశలను అడియాశలు చేసిందని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఋణం తీర్చుకోవాలని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బత్తుల సోమయ్య అన్నారు. ఉద్యమకారుల సమస్యలను మెమోరాండం రూపంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు నేరవేర్చుతారని కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారం అప్పగించామన్నారు. ఆనాటి నుండి హామీలు అమలు చేస్తారని కొండత ఆశతో ఎదురుచూస్తూన్నామని కేసిఆర్ కుటుంబం ఉపయోగం లేని ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యమకారులను విస్మరించారన్నారు. మీరూ ఆ బాటలోనే నడవద్దని తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు కొయ్య వెంకటనారాయణ పాలకుర్తి కృష్ణ ఫక్రుద్దీన్ జిల్లా అధ్యక్షులు అంబల రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి అంగిడి బిక్షం జిల్లా నాయకులు అయితే గాని జనార్ధన్ తేలూరి వెంకటేశ్వర్లు తునుగుపాటి చారి ఆఫ్జల్ జూని అశోక్ సింగ్ ఉల్లోజు వెంకన్న ఉల్లంగి పద్మ కుక్క సత్యం బొల్లి కొండ పాపయ్య రాజేష్ నాయక్ బోయినపల్లి రామాంజనేయులు కుర్రి ముత్తయ్య వడ్డెబోయిన వెంకటేశ్వర్లు ఎల్లు రామస్వామి జంపని అంజయ్య కాలింగ్ గురవయ్య కల్వకుంట్ల లత తుడుం వీరబాబు కూరపాటి కృష్ణమూర్తి తాప్సీ లింగయ్య గార్ల శేఖర్ గజ్జల ఎల్లయ్య బండి వెంకన్న చెరుకూరి శ్రీలక్ష్మి పెద్దపాక విజయ్ పుల్లూరి చంద్రకళ జొన్నాడ సింధు బత్తుల సుమతి గుడ్ల సావిత్రి సీతారత్నం అరుణ తదితరులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



మద్దూర్, మే 30 :

నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు కొడంగల్ డెవలప్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా వారు అన్నారు. మద్దూరు మండలంలో 151 చెక్కులు పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలకు కొద్దిగా ఆసరాగా ఉంటుందని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీడీవో నరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుల్ల నరసింహ, కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది, బీములు, మాజీ ఎంపీపీ సంజీవ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్ల పెద్ద మల్లికార్జున్, కుక్కల బాలరాజ్, వీరేష్ గౌడ్, కాజీ పురం చంద్రప్ప, పెదిరిపహాడ్ వెంకట రాములు, తదితరులు పాల్గొన్నారు.

## వివాదంలో సినిమా అవార్డులు

హైదరాబాద్

తెలంగాణలో రాజకీయ వేడి రాజుకుంది. గద్దర్ పేరుతో అవార్డులు ప్రకటిస్తూ.. 'పుష్ప 2' హీరో అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడిగా పురస్కారం ఇవ్వడంపై బీజేపీ కాంగ్రెస్‌ను ఎండగడుతోంది. ఒకవైపు పోలీసులకు వ్యతిరేకంగా ఉన్న సినిమాను విమర్శిస్తూనే.. మరోవైపు అదే వ్యక్తికి అవార్డు ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తోంది. ఇది కాంగ్రెస్ ద్వంద్వ నీతికి నిదర్శనమని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ వివాదం ఎటు దారి తీస్తుందో చూడాలి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణలో రాజకీయ విమర్శలు నానాటికీ తీవ్రమవుతున్నాయి. తాజాగా.. తెలంగాణ బీజేపీ తన సోషల్ మీడియా ఎక్స్ ఖాతాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రజా గాయకుడు గద్దర్ పేరుతో అవార్డులను ప్రకటించింది. ఈ పురస్కారాల్లో భాగంగా, 'పుష్ప 2' సినిమా హీరోగా చేసిన అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడి అవార్డు వరించింది. అయితే.. ఈ నిర్ణయంపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో, ముఖ్యంగా బీజేపీ నుండి పరోక్ష విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజానికి, 'పుష్ప' సినిమాలో పోలీసులు, ప్రభుత్వ వ్యవస్థలకు వ్యతిరేకంగా హీరో వ్యవహరించడంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గతంలో తీవ్ర విమర్శలు చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి పాత్రలను ప్రోత్సహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటీవల జరిగిన సంధ్యా థియేటర్ ఘటనలో కూడా అల్లు అర్జున్ తీరుపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు గుప్పించారు. ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా సాహసం చేసిన పాత్రకు అవార్డు ఇవ్వడం, అంతేకాకుండా పోలీసుల ఊచకోతకు కారణమైన నక్సల్ నేపథ్యం ఉన్న గద్దర్ పేరుతో అవార్డులు ప్రకటించడంపై బీజేపీ పరోక్షంగా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. బీజేపీ తెలంగాణ తన సోషల్ మీడియా ఖాతాలో "రంగు రంగుల జండాలు మార్చిన రంగోలి రేవంత్ నాయకత్వంలో... అసలు రంగు కాంగ్రెస్ నాయకులు మర్చిపోయినట్టున్నారు" అంటూ వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. దీని ద్వారా.. ఒకవైపు పోలీసులకు వ్యతిరేకంగా ప్రచారం చేసే సినిమాలను, వ్యక్తులను విమర్శిస్తూనే, మరోవైపు అటువంటి వారికి అవార్డులు ఇవ్వడం, గతంలో నక్సల్ ఉద్యమ నేపథ్యం ఉన్న వారికి పురస్కారాలు ప్రకటించడం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తుందని బీజేపీ పరోక్షంగా ఆరోపిస్తోంది. ఇది తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ విమర్శలకు మరింత పదును పెడుతూ.. 'పోలీసులపై ఇంత ప్రేమ ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు... అదే పోలీసుల ఊచకోతకు కారణమైన గద్దర్ పేరును ఉత్తమ అవార్డులకు పెడతారు' అని బీజేపీ ఆరోపించింది.

## పట్టు వస్త్రం పై ముఖ్యమంత్రి ఫోటో తెలంగాణ లోగో వేసిన చేనేత కార్మికుడు




**మద్దూర్, మే 30:-**

నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామానికి చెందిన ఎంగలి అంజనేయులు తన చేతితోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో, తెలంగాణ లోగో, 6 గ్యారంటీలను కళ్ళకు స్పష్టంగా కనిపించేటట్లు చూపించి పట్టువస్త్రంపై వేసి తన నైపుణ్యాన్ని చూపించారు. శుక్రవారం రోజు ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి మద్దూరులో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం అనంతరం ఆంజనేయులు వేసిన పట్టు వస్త్రం చూసి ఆశ్చర్యపోయారు. చేనేత కార్మికుని తోని మాట్లాడుతూ ఇలాంటివి మరెన్నో వేయాలని ఆయనను పొగిడారు ఈ కార్యక్రమంలో కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ అధికారి వెంకట్ రెడ్డి, మండల తహసిల్దార్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీడీవో నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహ, మాజీ ఎంపీపీ సంజీవ్ కుమార్, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ లీకేజ్ తృటి తప్పిన ప్రమాదం

**ప్రమాదం నుండి మంటలను ఆర్పిన ఫైర్ ఇంజన్**

**ఊపిరి పీలుచుకున్న చుట్టుపక్కల జనాలు,ఇంటి యాజమాని**




**సంస్థాన్ నారాయణపుర్, మే 30( సూర్య ప్రతినిధి):**

ఇంట్లో గ్యాస్ సిలిండర్ లికేజ్ కావడం తో తృటి తప్పిన ప్రమాదం చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు కర్నాటి పాండరయ్య ఇంట్లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ లీకేజ్ కావడంతో వెంటనే అక్కడ ఉన్న బస్సలతో మంటలను ఆర్పడానికి ప్రయత్నించగా అవి రగులుకొని ఇల్లంతా పోగచుట్టుకోవడంతో గ్యాస్ సిలిండర్ పేలిపోయే పరిస్థితి కనపడంతో ఇంటిలో ఉన్న వారంతా భయభ్రాంతులకు గురై బయటికి రావడం జరిగింది.కేకలు వేయడంతో స్థానికులు చుట్టుపక్కల వారు గమనించి మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తుండగా మంటలు ఎగిసి పడటంతో దాదాపుగా గంటన్నర పాటు గ్యాస్ సిలిండర్ పేలే ప్రమాదమే చోటుచేకోవచ్చని గ్యాస్ ఏజెన్సీ తెలపడంతో చుట్టుపక్కల వారు ఇంటిలోకి ఎవరూ పోకుండా అక్కడే ఉండిపోవడం జరిగింది. వెంటనే పోలీస్ సిబ్బంది ఫైర్ ఇంజన్ కి ఫోన్ చేసి పిలిపించడంతో మంటలను ఆర్పీ ప్రమాదం నుండి తప్పించారు. ఇలాంటివి జరిగినప్పుడు భయపడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఫైర్ ఇంజన్ సిబ్బంది తెలియజేశారు

## పంటల గురించి రైతులకు అవగాహన

**సూర్య ప్రతినిధి మర్రిగూడ**





నల్గొండ జిల్లా మర్రిగూడ మండల్ వట్టిపల్లి గ్రామంలో శుక్రవారం రోజున మర్రిగూడ అగ్రికల్ ఆఫీసర్ ఏవో సహస్ మరియు ఏఈఓ విజయ్ కుమార్ వట్టిపల్లి గ్రామపంచాయతీలో రైతులకు వర్ష కాలపు పంటల గురించి పత్తి వరి కంది పెసలు పంటల గురించి రైతులకు అవగాహన నిర్వహించారు అంత మార్పిడి వల్ల కలిగే లాభాలు వాటి వల్ల అధిక దిగుబడులు పొందవచ్చు అని సూచించారు

## ఉద్యమకారులకు భూమి ఇవ్వాలన్న హామీ నెరవేర్చండి.

**సీఎం రేవంత్‌కు ఫోరం విజ్ఞప్తి**

**ఇబ్రహీంపట్నం, సూర్య ప్రతినిధి:**




తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల భూమి వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్ద ఎత్తున డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్ నేతృత్వంలో ఉద్యమకారులు హైదరాబాద్ అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కు బయలుదేరి, ముఖ్యమంత్రి వినతి పత్రాన్ని అందజేస్తామని తెలియజేశారు. "తెలంగాణ ఉద్యమ ఫలితం రాజ్యంగా రూపుదిద్దు కుంది. కానీ ఉద్యమంలో ప్రాణాలు అర్పించినవారి, జీవితాలను త్యాగం చేసినవారి కుటుంబాలు ఇంకా న్యాయం కోసం ఎదురుచూస్తున్నాయి. సీఎం ప్రకటించిన భూముల హామీని జూన్ 2వ తేదీలోపు నెరవేర్చాలి" అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమకారులు, సంఘనాయకులు పాల్గొన్నారు. ఉద్యమకా రుల ఫోరం ప్రకటన ప్రకారం, వాగ్దానాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కార్యరూ పంలోకి రావాలనే ఉద్దేశంతోనే ఈ వినతి కార్యక్రమం చేపట్టినట్లు వారు స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి,






- పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పరిరక్షణకై ఐక్యంగా పోరాడి కాపాడుకుందాం
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**భువనగిరి, మే 30( సూర్య ప్రతినిధి):**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని ఈ కుట్రలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడి చట్టాన్ని పరిరక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, చట్టపరి రక్షణ కోసం వందలాది మంది కార్మికులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా పరిపాలన అధికారి జగన్ కి మెమోరాండం ఇచ్చిన అనంతరం ధర్నాలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం బడ్జెట్లో 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉంటే 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. నిధులు తగ్గించడం, పని దినాలు తగ్గించడం, జాబ్ కార్డులు ఇవ్వకపోవడం, కూలీ రేటు పెంచకపోవడం, చట్టంలో ఉన్న వాటిని అమలు చేయకుండా మౌలిక వసతులను తగ్గించడం మోడీ ప్రభుత్వం నిత్యము కొనసాగిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి ఉపాధి హామీ పనులకు పోతే డబ్బులు రావని భయాన్ని కార్మికులలో సృష్టిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. మున్సిపల్ పట్టణాల్లో, నగర



పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించి పేదలకు, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని, జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, ఉపాధి హామీలో పనిచేస్తున్న బార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుండి విధిగా అందించాలని కోరారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, 2025 జనవరి నుండి బందు చేసిన (నిలుపుదల చేసిన) నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలి, జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 164 ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను, ఖాళీగా ఉన్న ఏ.పి.ఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలి డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఈ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని కొనసాగిస్తామని నర్సింహ పాలకులను హేచరించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఇప్పటికైనా సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డుతో లింక్, ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని అన్నారు. కార్మికులు చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని, అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ సూచించారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని, పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసిన 10,517 మందికి వెంటనే డబ్బులు ఇవ్వాలని, 20 గుంటల లోపు భూమి ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసి 12 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు ఉధృతంగా పోరాటాల నిర్వాహణకు సిద్ధం కావాలని యాదగిరి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగి స్వామి, గుంటోజు శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కూకుట్ల చొక్కా కుమారి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జెరాములు, జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ పాల్గొని మాట్లాడగా. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, కొండాపురం యాదగిరి, సిలివేరి ఎల్లయ్య, దొడ్డి బిక్షపతి, బోయ యాదయ్య, మెతుకు అంజయ్య, మానె సాలయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, వల్లంబట్ల శ్రీనివాసరావు, చింతకాయల నర్సింహ, గాడి శ్రీనివాస్ తో పాటు జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, జంగయ్య, పబ్బోజు రాధమ్మ , రామలీల, యాదమ్మ, లక్ష్మమ్మ, అనురాధ, పద్మ, బుచ్చమ్మ, సరూప తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా విద్యాధికారి కనుసైగల్లో అనుమతులు లేని పాఠశాలలో ఎన్నో**

**ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి - తిగుళ్ళ శ్రీనివాస్**




**చౌటుప్పల్, మే 30( సూర్య ప్రతినిధి ):**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో అనుమతులు లేకుండా నడుస్తున్న శ్రీచైతన్య,అంబిటాస్, నారాయణ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు నెల రోజుల క్రితం జిల్లా విద్యాధికారి కి అనుమతులు లేని పాఠశాలలపై ఫిర్యాదు చేయగా వారు స్పందించి ఈ పాఠశాలలకు ఎలాంటి అనుమతులు లేవు ఈ పాఠశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు కానీ ఈ చౌటుప్పల్ మండలం తో పాటు జిల్లాలో అనుమతులు లేకుండా వచ్చిన అన్ని పాఠశాలలో జిల్లా విద్యాధికారి కనుసైగల్లో నడుస్తున్న పరుస్తుందన్నారు బాధ్యతగా ప్రభుత్వ విద్య అందరికీ అందే విధంగా వివరించాల్సిన బాధ్యులే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు మారడం సరైనది కాదన్నారు వెంటనే జిల్లా విద్యాధికారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు ఈ పోటీ ప్రపంచంలో కాలనీలో ఒక బాబు ప్రవేట్ పాఠశాలలో చేరితే మా బాబును ప్రవేట్ పాఠశాలలో చేర్చాలని రంగుల లోకంలో తల్లిదండ్రులు మునిగి వారి రక్తం ధారపోసైన సరే వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని చెప్పి ప్రైవేటు పాఠశాలలకు కష్టాలు ఎదురైనా పంపుతున్న పరుస్తున్నది మార్కెట్లో కొత్త పేరుతో కొత్త కొత్త పాఠశాలలు తీసుకొచ్చి ఇష్టానుసారమైన ఫీజులు నిర్ణయిస్తా ఉన్నారు ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు అన్ని పాఠశాలలకు ఒకే ఫీజు ఉండే విధంగా పాఠశాల ఎదుట ఫీజు బోర్డు పట్టిక ఏర్పాటు చేయాలి అన్నారు అదేవిధంగా అకాడమిక్ ప్రారంభంలో అన్ని పాఠశాలల్లో స్టేషనరీ వ్యాపారం అరికట్టాలన్నారు. ఈ అనుమతులు లేని పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ గా చౌటుప్పల్ మండల కమిటీగా జిల్లా వ్యాప్తంగా అందరు విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

## సీజనల్ వ్యాధులు విస్తరించే ప్రమాదం..

**వరంగల్**

తెలంగాణలో వానల తీవ్రత పెరిగిన నేపథ్యంలో.. వైద్య ఆరోగ్య సంస్థలు ప్రజలను వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాయి. మున్ముందు భారీ వానలు కురుస్తాయనే నివేదికల దృష్ట్యా.. వ్యాధుల విస్తరణ నిరోధానికి పలు నిర్దేశాలు చేశారు. దోమ తెరల వాడకం, నీటి నిలువ తొలగించడం, శుద్ధి చేసిన నీటిని తాగడం, బహిరంగ ఆహారాలు నివారించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటివి ముఖ్యమని పేర్కొన్నారు. జ్వరం, దగ్గు వంటి అనారోగ్య లక్షణాలున్న వారు ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాలని.. అత్యవసరాలలో 108కి డయల్ చేయాలని సూచించారుతెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజుల్లో భారీ వర్ష సూచన ఉండడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలంగాణ ప్రజా వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేసింది.వర్షాకాలంలో సాధారణంగా పెరిగే దోమల బెడదను నివారించడం అత్యంత ముఖ్యం. దీని కోసం, ఇళ్లలోని తలుపులు, కిటికీలకు మస్కిటో నెట్‌లను అమర్చుకోవడం ద్వారా దోమల ప్రవేశాన్ని అరికట్టవచ్చని వైద్య శాఖ సూచించింది. అంతేకాకుండా, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించి, ఇళ్ల పరిసరాల్లోని నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమల ఉత్పత్తిని నియంత్రించవచ్చు. ఈ చర్యలు డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను గణనీయంగా తగ్గిస్తాయి.ఇక.. తాగునీటి విషయంలో కూడా అప్రమత్తత అవసరం. ఫిల్టర్ చేసిన లేదా కాచి వడగట్టిన నీటిని మాత్రమే తాగాలని ఆరోగ్య శాఖ నొక్కి చెప్పింది. బయటి ఆహార పదార్థాలను తినడం మానుకోవాలని, వాటి వల్ల జీర్ణాశయ సంబంధిత ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది.వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలుప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. తరచుగా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. గాలి ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్ల నివారణకు, జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలున్న వారికి దూరంగా ఉండాలి. ఒకరినొకరు కలుసుకునేటప్పుడు చేతులు కలపడం వంటివి తగ్గించుకోవాలి. ఒకవేళ అలా చేస్తే, తప్పనిసరిగా శానిటైజర్‌తో చేతులను శుభ్రం చేసుకోవాలి.ఎవరికైనా దగ్గు, జ్వరం, తలనొప్పి, గొంతు నొప్పి వంటి సీజనల్ వ్యాధి లక్షణాలు కనిపిస్తే, ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చాలని వైద్య శాఖ విజ్ఞప్తి చేసింది. అత్యవసర పరిస్థితుల్లో 108కి కాల్ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కేంద్రాలు అన్ని రకాల వైద్య సదుపాయాలతో, సిబ్బందితో సిద్ధంగా ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరింది. వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే, ఈ సూచనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు కోరారు.

# ఇందుర్తి మేటిచందాపురంలో గ్రామ బొడ్రాయి

## భక్తి, సంప్రదాయం, సమిష్టి శ్రద్ధకు నిలయంగా మారిన వేడుకలు





**మర్రిగూడ, సూర్య ప్రతినిధి :** మర్రిగూడ మండలంలోని ఇందుర్తి మేటిచందాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గ్రామ బొడ్రాయి (నాభి శిల) తృతీయ వార్షికోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. సంప్రదాయానికి చిహ్నంగా నిలిచిన ఈ ఉత్సవం గ్రామ ప్రజల, భక్తుల భాగస్వామ్యంతో జాతరలా మారింది. మంగళ వాయిద్యాల మధ్య ప్రారంభమైన ఉత్సవం గణపతి పూజతో ఆరంభమై పుణ్యావచనము, రక్షాబంధనము, మండపారాధన వంటి శాస్త్రోక్త పూజలతో ముందుకు సాగింది. అనంతరం, గ్రామ దేవత అయిన బొడ్రాయి నాభిశిలకు ఘనంగా అభిషేకాలు నిర్వహించగా, చండీ గణపతి హెూమాలు, 21కిలోల అన్నంతో బలి కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పవిత్రమైన మహా పూర్ణాహుతి, కలశ సంప్రోక్షణ వంటివి గ్రామ ప్రాంగణాన్ని పవిత్రతతో నింపాయి. ఈ యాగాలు, పూజా కార్యక్రమాల్లో బ్రహ్మశ్రీ మహంకాళి వెంకటరమణ శర్మ మరియు శక్తి పూజారి




ఏర్పుల యాదయ్య ఆధ్వర్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈపూజ వేడుకల్లో గణపతి హెూమం పూర్ణామతి, పాల్గొన్న ఐతగోని యాదగిరి గౌడ్, కుంభం సత్యనారాయణరెడ్డి, ఊరిపక్క నాగేష్, రాఘు గౌడ్, పందిరి బుచ్చయ్య, బొల్లోజు వెంకటాచారి తదితరులు గణేష్ చండీ హెూమం నిర్వహించి, పూర్ణావతి కార్యక్రమాన్ని ఘనంగా పూర్తి చేశారు. ఈ ఉత్సవానికి గ్రామానికి చెందిన, ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న కుంభం శ్రీనివాస్ రెడ్డి తనవంతు సహకారం ఐతగోని యాదగిరి గౌడ్ అన్ని తనై ముందుండి నడిపించడం గ్రామస్థులు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులైన ఐతగోని యాదగిరి, గణేష్ గౌడ్, రఘు గౌడ్, అశోక్ గౌడ్, పందిరి బుచ్చయ్య, నాగబండి నరసింహా గుప్తా, బొల్లోజు వెంకటాచారి తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రధాన పాత్ర వహించారు. "గ్రామ ప్రజల భాగస్వామ్యంతో జరిగే ఈఉత్సవం భక్తిశ్రద్ధలతో గ్రామీణ సాంస్కృతిక గొప్పతనాన్ని వెలుగులోకి తెస్తోంది" అని నిర్వాహకులు తెలియజేశారు.

# మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ వ్యవహారం..

# తెలంగాణ ప్రభుత్వ కీలక ప్రకటన

**హైదరాబాద్:** మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ సంచలన ఆరోపణల వ్యవహారంపై విచారణ ముగిసిందని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ అంశంపై తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ శుక్రవారం మాట్లాడారు. "మిస్ ఇంగ్లండ్ మ్యాగీపై తెలంగాణ ప్రభుత్వ విచారణ ముగిసింది. అయితే ఆమె విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోదు. మిస్ వరల్డ్ నిర్వాహకులు లండన్‌లో కేసు వేశారు. ఆమెపై యూకే ప్రభుత్వమే లీగల్ చర్యలు తీసుకుంటుంది" అని జయేష్ రంజన్ స్పష్టం చేశారు. వ్యక్తిగత, నైతిక కారణాలను చూపుతూ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి నిష్క్రమిస్తూ మిల్లా మ్యాగీ స్వదేశానికి తిరిగి వెళ్లిపోయారు. ఆపై ఆమె బ్రిటిష్ టాబ్లాయిడ్ ది సన్‌తో మాట్లాడుతూ సంచలన ఆరోపణలు చేశారు. "హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలనడంతో ఎంతో ఒత్తిడికి గురయ్యా. తెలంగాణపై గౌరవం పెరిగింది. అక్కడి అతిథ్యం బాగుంది. కానీ, మేం పోటీలకు వచ్చామో, దేనికొచ్చామో అర్థం కాలేదు.. ఇవేం పోటీలు?" అని ఆమె అన్నట్లు సదరు టాబ్లాయిడ్ కథనం ఇచ్చింది. అయితే, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ ఈ ఆరోపణలను ఖండించారు. తన తల్లి అనారోగ్యం కారణంగా కుటుంబ అత్యవసర పరిస్థితి ఏర్పడిందని, అందుకే ఆమె




పోటీ నుండి వైదొలగాలని అభ్యర్థించారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీలు.. గౌరవం, బ్యూటీ విత్ ఏ పర్పస్ విలువలకు కట్టుబడి ఉంది అని స్పష్టం చేశారు. అయితే ఈ వ్యవహారంపై తెలంగాణాలో రాజకీయ దుమారం రేగింది. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించాయి. దీంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

# బీఆర్ఎస్ మూడు ముక్కలు?

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మౌనం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారి తీస్తోంది. ఆయన నిర్ణయాల్లోని ఊగిసలాట, స్పష్టత లేకపోవడం వల్ల పార్టీ శ్రేణులు మూడు గ్రూపులుగా విడిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్ రావు, కూతురు కవిత – ఈ ముగ్గురికీ పార్టీలో సొంత బలగాలున్నాయి. నిజానికి, ఈ మూడు శక్తులు కలిసికట్టుగా ఉంటేనే బీఆర్ఎస్ బలంగా ఉంటుంది. కానీ, ప్రస్తుత పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వాన్ని సమర్థంగా ఎదుర్కొని పార్టీని పటిష్టపరచాల్సిన సమయంలో, అంతర్గత గ్రూపు రాజకీయాలతో బీఆర్ఎస్ బలహీనపడుతోందిఇటీవలే కవిత రాసిన ఒక లేఖ బహిర్గతం కావడంతో పార్టీలోని విభేదాలు రచ్చకెక్కాయి. బీఆర్ఎస్ లో ఏదో జరుగుతోందనే వార్తలు, కథనాలు మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. పార్టీలో ఈ విభేదాలను నిలువరించడం పార్టీ పెద్దగా కేసీఆర్ కే సాధ్యం. ఆయన చొరవ తీసుకుంటేనే ఈ పరిస్థితికి ముగింపు పడుతుంది. లేదంటే, ఈ అంతర్గత కలహాలు పార్టీని పూర్తిగా ముంచే ప్రమాదం ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం తర్వాత పార్టీ గాడి తప్పినట్లు, అంతర్గత లుకలుకలు బయటపడినట్లు స్పష్టంగా అర్థమవుతోంది. కేసీఆర్ కుటుంబ సభ్యుల మధ్యనే ఆధిపత్య పోరు నడుస్తుండడంతో పార్టీలోని కీలక నేతలతో సహా కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. కవిత రాసిన లేఖ ఈ గ్రూపు తగాదాలకు కొత్త మలుపునిచ్చింది. కవిత అమెరికా పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో నాటకీయంగా ఈ లేఖ లీక్ కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ లీకు వెనుక ఎవరున్నారనేది పక్కన పెడితే, అసలు కవిత పార్టీకి సంబంధించిన అంశాలపై లేఖ రాయాల్సినంత తీవ్రమైన పరిస్థితులు బీఆర్ఎస్ లో ఏర్పడ్డాయనేదే ఇక్కడ కీలకం. ఈ లేఖ తానే రాశానని కవిత స్వయంగా అంగీకరించడం పార్టీలో విభేదాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలియజేస్తోంది. పార్టీ బలోపేతం కోసమే తాను ఈ లేఖ రాశానని కవిత చెప్పినప్పటికీ, దీనికి మీడియాలో, సోషల్ మీడియాలో లభించినంత విస్తృతమైన చర్చ క్షేత్రస్థాయిలో జరగలేదు. ప్రజలు కూడా ఇదంతా ఒక కుటుంబ డ్రామాగానే ఉందని, కేసీఆర్ జోక్యం చేసుకుంటే అంతా సమిసిపోతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో కూడా కవితకు ఆశించిన మద్దతు లభించలేదు. ఈ లేఖ వెనుక అదృశ్య శక్తులు ఉన్నాయనే అభిప్రాయం బీఆర్ఎస్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఎయిర్‌పోర్ట్‌లో కవిత విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని చెప్పడంపై పార్టీ కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో 'కవిత సీఎం సీఎం' అంటూ ఆమె అనుచరులు చేసిన నినాదాలను కవిత వారించి ఉంటే, ఆమె కేసీఆర్‌ను ధిక్కరించలేదనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో కలిగి, ఆమెకు కొంత మద్దతు లభించేది. బీఆర్ఎస్ లో కేటీఆర్, కవిత, హరీశ్ మధ్య ఆధిపత్య పోరుపై భిన్నమైన అభిప్రాయాలున్నాయి. కేటీఆర్ ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండడంతో పార్టీలో ఆయనది ప్రత్యేక స్థానం. ఇదే సమయంలో పార్టీలో హరీశ్ రావుకు కూడా కీలక ప్రాధాన్యతే ఉంది. ఉద్యమ సమయం నుంచి పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న హరీశ్ రావుపై ఎవరూ ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉంటే బాగుంటుందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో ఉంది. పార్టీలో కుటుంబ సభ్యుల మధ్యే పోరు నడుస్తుండడంతో కేసీఆర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. హరీశ్ బలమేంటో, తనయుడి బలహీనత ఏంటో బాగా తెలిసిన కేసీఆర్ కొడుకు కేటీఆర్ ను ఒక మెట్టు ఎక్కించడానికి, మేనల్లుడు హరీశ్ ను ఒక మెట్టు దించే ప్రయత్నాలు గతంలో అనేకసార్లు చేశారు.

## స్లీపర్ సెల్‌లో యూ ట్యూబర్ బయ్యా యాదవ్

**హైదరాబాద్ :** యూట్యూబ్ సెలబ్రిటీ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న వారిలో ఒకరు బయ్యా సన్నీ యాదవ్. ప్రపంచం మొత్తం బైక్ మీద తిరుగుతూ, అందుకు సంబంధించిన వీడియోస్ ని యూట్యూబ్ లో అప్లోడ్ చేయడం, అవి బాగా వైరల్ అవ్వడం వంటివి జరుగుతూ ఉండేవి. అయితే బెట్టింగ్ యాప్స్ ని ఒక రేంజ్ లో ప్రమోట్ చేయడం వల్ల ఇతనిపై కేసులు నమోదు చేసి గత కొంతకాలంగా పోలీసులు ఇతని ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఎట్టకేలకు రీసెంట్ గా అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకొని ఇతన్ని విచారించగా కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. 'ఆపరేషన్ సింధూర్' సమయంలో ఇతను పాకిస్తాన్ లో ఉండేవాడట. దుబాయ్ లో ఉన్నప్పుడు ఈయనకు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. దీంతో ఆయన దుబాయి నుండి నేరుగా పాకిస్తాన్ కి వచ్చాడు. ఇప్పటి వరకు ఈయన 5 సార్లు పాకిస్తాన్ కి వెళ్లినట్టు సమాచారం. అసలు ఇరు దేశాల మధ్య రాకపోకలు ఆగిపోయిన సమయంలో ఇతను పాకిస్తాన్ కి ఎలా చేరాడు?, దేశం కష్టమైన పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఇతను శత్రు దేశం లో ఎందుకు తలదాచుకున్నాడు? అనే అంశాలపై ప్రస్తుతం పోలీసులు ఆరా తీస్తున్నారు. రీసెంట్ గానే పాకిస్తాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రా ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె తో సన్నీ కి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోసం లో కూడా విచారిస్తున్నారు పోలీసులు. ఇతని గురించి తెలిసిన ఈ కొత్త నిజాలను చూసి నెటిజెన్స్ నోరెళ్లబెడుతున్నారు. ఎదో బెట్టింగ్ స్కాం లో ఒక్కటే ఇరుకున్నాడని అనుకుంటే, ఇరు దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న సమయం లో శత్రు దేశం లో తలదాచుకోవడం లో ఆంతర్యం ఏమిటి?, ఇతనికి కూడా పాకిస్తాన్ టెర్రరిస్ట్స్ తో సంబంధాలు ఉన్నాయా?, మన దేశం లో పాకిస్తాన్ స్లీపర్ సెల్స్ చాలా మంది ఉన్నారు. రీసెంట్ గానే వైజాగ్ లో కూడా ఒక స్లీపర్ సెల్ ని పోలీసులు గుర్తించి అరెస్ట్ చేసిన సంగతి మన అందరికీ తెలిసిందే. బన్నీ సన్నీ యాదవ్ కూడా ఆ కోవకు చెందిన వ్యక్తియేనా? అని అతన్ని అనుసరించే వాళ్ళు కూడా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ ప్రశ్నిస్తున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు పోలీసులే తెలియచేయాల్సి ఉంటుంది. సన్నీ యాదవ్ ఒక విధంగా అరెస్ట్ అవ్వడానికి కారణం అన్వేష్ అనొచ్చు (నా అన్వేషణ, ప్రపంచ యాత్రికుడు). బెట్టింగ్ యాప్స్ పై ఆయన పెద్ద యుద్ధమే చేస్తున్నాడు. గతంలో ఈ అంశంపై వీళ్లిద్దరి మధ్య గొడవలు వేరే లెవెల్ లో జరిగాయి. అసభ్యకరమైన పాదయాజాలంతో దూషించుకున్నారు. అన్వేష్ వల్ల సన్నీ యాదవ్ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేయడం లో కింగ్ అని తెలిసి అతని పై కేసు ని నమోదు చేసాడు, ఎట్టకేలకు ఇప్పుడు అదుపులోకి తీసుకున్నారు.


## ఆయుష్మాన్ స్కీంలో ఇంపార్ట్ టెంట్ అప్ డేట్

**హైదరాబాద్ :** ఆదాయంతో సంబంధం లేకుండా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో సీనియర్ సిటిజన్స్ చికిత్స పొందవచ్చు. అయితే 70 ఏళ్ళు పైబడిన ఈ కార్డు కోసం ఆయుష్మాన్ భారత్ యాప్ ద్వారా 10 సులభమైన దశలలో ఎలా దరఖాస్తు చేసుకోవాలో అలాగే ఈ కేవైసీ ప్రక్రియ ఎలా పూర్తి చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. 70 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్స్ కి కేంద్ర ప్రభుత్వం ఒక శుభవార్త తెలిపింది. పై వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా కూడా ఆసుపత్రి ఖర్చుల గురించి భయపడాల్సిన అవసరం ఉండదు. సీనియర్ సిటిజన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ వయా వందన యోజన పథకం ద్వారా సీనియర్ సిటిజన్స్ ఉచితంగా ఐదు లక్షల వరకు బీమా పొందవచ్చు. మీరు సంపాదించిన దానితో సంబంధం లేకుండా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ కార్డుతో సీనియర్ సిటిజన్స్ ఉచితంగా చికిత్స చేయించుకోవచ్చు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్టోబర్ 2024లో ప్రారంభించిన ఈ పథకం ఆయుష్మాన్ భారత్ లో ఒక భాగం అని చెప్పొచ్చు. ఈ పథకం కింద 70 ఏళ్ళు భయపడిన ప్రతి ఒక్కరు కూడా ఐదు లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆరోగ్య భీమా కవరేజ్ పొందవచ్చు. సీనియర్ సిటిజన్స్ కి ఈ కార్డు ఉంటే చాలు వాళ్ళు అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో కూడా ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చు. వీరికి ఇంతకుముందు ఉన్న వ్యాధులు అన్నిటికీ కూడా కార్డు తీసుకున్న తొలి రోజు నుంచి ఆసుపత్రిలో చికిత్స అందుతుంది. వెయిట్ చేయాల్సిన అవసరం కూడా ఉండదు. ఈ కార్డు కోసం మీ ఫోన్లోనే దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా మీరు ఆయుష్మాన్ భారత్ యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలి. ఇందులో బెనిఫిషియరీగా లాగిన్ అవ్వాలి. మొబైల్ నెంబర్ ఇచ్చి ఓటిపి ద్వారా లాగిన్ అవ్వండి. ఆ తర్వాత మీ రాష్ట్రం పేరుతో పాటు ఆధార్ నెంబర్ కూడా ఎంటర్ చేయండి. ఒకవేళ ఈ జాబితాలో మీ పేరు కనిపించకపోతే వెంటనే ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయండి. ఓటిపి పొందిన తర్వాత అనుమతి ఇవ్వండి. అందులో వివరాలన్నీ పూర్తిగా నింపి డిక్లరేషన్ను సమర్పించండి. చివరకు మీ మొబైల్ ఫోన్కు వచ్చే ఓటీపీ నెంబర్ను ఎంటర్ చేయండి. అలాగే క్యాటగిరి పిన్కోడ్ వంటి వివరాలు కూడా ఇవ్వండి. ఒకవేళ మీ ఇంట్లో 70 ఏళ్ళు పైబడిన ఇతర కుటుంబ సభ్యులు కూడా ఎవరైనా ఉన్నట్లయితే వాళ్ల వివరాలను కూడా యాడ్ చేసి చివరకు సబ్మిట్ చేయండి. ఈ దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత మీరు యాప్ నుంచే ఈ కార్డును డౌన్లోడ్ చేసుకోవచ్చు.

## సిటీలో మరో రెండు ఫ్లై ఓవర్లు



**హైదరాబాద్ :** తెలంగాణలోని రేవంత్ సర్కార్ హైదరాబాద్ నగరం అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటుంది. భాగ్యనగరంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని భావించిన రేవంత్ సర్కార్.. సుమారు 7 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చుతో.. హై సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్ట్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా దాదాపు రూ.1740 కోట్ల ఖర్చుతో.. ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, రోడ్డు డెవలప్‌మెంట్ పనుల కోసం జీహెచ్ఎంసీ.. ఇప్పటికే టెండర్లు పిలిచింది. ఇక ఇప్పటికే నగరంలో పలు ఫ్లైఓవర్లు ప్రారంభం కాగా.. మరి కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. ఇదిలా ఉండగా తాజాగా జీహెచ్ఎంసీ హైదరాబాదీలకు మరో శుభవార్త చెప్పింది. నగరంలో బాగా రద్దీ ఉండే రెండు ప్రాంతాల్లో.. మరో రెండు ఫ్లై ఓవర్లు, ఒక అండర్‌పాస్ నిర్మాణ పనుల కోసం తాజాగా టెండర్లను ఆహ్వానించింది. ఈ మూడింటి నిర్మాణ పనులకు.. ఒకే ప్యాకేజీ కింద టెండర్లు ఆహ్వానించింది. వీటి నిర్మాణానికి సుమారు రూ.368 కోట్లుగా జీహెచ్ఎంసీ అంచనా వేసింది. వీటికి జూన్ 18న టెండర్లు సమర్పించడానికి చివరి తేదీగా అధికారులు ప్రకటించారు. ఈ మూడింటి నిర్మాణంతో.. హైసిటీ పనుల్లో మరో అడుగు ముందుకు పడినట్లయింది. జీహెచ్ఎంసీ తాజాగా నిర్మించదలిచిన రెండు ఫ్లైఓవర్ల విషయానికి వస్తే.. ఒకటి బంజారాహిల్స్ ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జీవీకే మాల్ రోడ్డు వైపు రెండు లేన్లతో కాగా.. మరోకటి జంక్షన్ వద్ద 2 లేన్ల అండర్‌పాస్, 3 లేన్లతో ఫ్లై ఓవర్ నిర్మించనుంది. ఇప్పుడు ఈ పనులకు జీహెచ్ఎంసీ టెండర్లు ఆహ్వానించింది. ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వద్ద నిర్మించ తలపెట్టిన ఫ్లై ఓవర్ నిర్మాణం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3 మీదుగా అటు నుంచి జీవీకే మాల్‌వైపు కొనసాగుతంది. రెండు లేన్లతో ఒక అండర్‌పాస్ నిర్మించేందుకు జీహెచ్ఎంసీ ప్రణాళికలు రచిస్తోంది. ఇది అందుబాటులోకి వస్తే.. ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి శ్రీనగర్ కాలనీ రూట్‌లో వెళ్లే వారికి చాలా ఉపయోగకరంగా ఉండనుంది. పది మీటర్ల వెడల్పుతో ఈ అండర్‌పాస్ నిర్మించనున్నారు. అంతేకాక ఇక్కడ ఫుట్‌పాత్‌లతో పాటు రెండు లక్షల నీటి సామర్థ్యంతో భూగర్భ సంప్ నిర్మాణం కూడా చేపట్టనున్నారు. బంజారాహిల్స్ ముగ్ధ జంక్షన్ నుంచి మీదుగా ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వైపు 3 లేన్లతో దీన్ని నిర్మించనున్నారు. ఈ ఫ్లైఓవర్ వెడల్పు 12 మీటర్లుగా ఉండనుంది. ఈ ప్యాకేజీలో నిర్మాణం చేపట్టబోయే ఈ ఫ్లైఓవర్లు ప్రయాణ మార్గం ఒకే దిశగా సాగనుంది. ఇవి అందుబాటులోకి వస్తే.. ఈ రద్దీ ఏరియాల్లో ట్రాఫిక్ కష్టాలు తీరతాయంటున్నారు. ఈ పనుల ప్రారంభం కోసం జీహెచ్ఎంసీ టెండర్లను ఆహ్వానించింది. దీనిలో ఎంపికయ్యే ఏజెన్సీయే.. ఈ ఫ్లైఓవర్ల నిర్మాణానికి సంబంధించిన సర్వే, డిజైన్‌తో సహా మొత్తం పనులు చేయాల్సి



# విజయ్ దేవరకొండకు కాంతారావు స్మారక పురస్కారం

## స్పందించిన నటుడు

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నటుడు విజయ్ దేవరకొండకి 'కాంతారావు స్మారక పురస్కారం' ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తనకు ఈ అవార్డు ప్రకటించడంపై విజయ్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలియజేస్తూ విజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నాకు కాంతారావు స్మారక పురస్కారం రావడం చాలా గౌరవంగా ఉంది. నట ప్రపూర్ణ కాంతారావు గారి పేరు మీద ఈ అవార్డు రావడం నా అదృష్టం. తెలంగాణ ప్రభుత్వానికి, జ్యూరీకి, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికీ నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాను". అలాగే, 2016లో వచ్చిన పెళ్లిచూపులు సినిమాకి 2వ ఉత్తమ చిత్రంగా అవార్డు రావడం కూడా సంతోషంగా ఉంది. పెళ్లిచూపులు ఎప్పటికీ నా గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. నా అభిమానులందరికీ, ఇది మీకోసమే. మీ ప్రేమ నాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంది. నా కుటుంబ సభ్యులకి, డైరెక్టర్స్‌కి, నా టీమ్‌కి.. ఈ ప్రయాణంలో నాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఎప్పటికీ కృతజ్ఞుడిని. ఇట్లు మీ విజయ్ దేవరకొండ అంటూ విజయ్ రాసుకొచ్చాడు.

# జార్జియాలో 'అఖండ 2'

## షూటింగ్ వీడియో వైరల్

నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న సంచలన చిత్రం 'అఖండ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా కీలక షెడ్యూల్ కోసం చిత్ర బృందం జార్జియా చేరుకుంది. అక్కడ బాలయ్యపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. 'అఖండ' సృష్టించిన ప్రభంజనం తర్వాత, దాని సీక్వెల్ 'అఖండ 2' (అఖండ 2 –తాండవం) పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్, ఇప్పుడు జార్జియాలోని సుందరమైన ప్రదేశాలను ఎంచుకుంది. బోయపాటి శ్రీను ఈ యాక్షన్ బ్లాక్‌లను అత్యంత భారీ ఎత్తున ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో విదేశీ ఫైటర్స్ కూడా పాల్గొననున్నారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు ఈ జార్జియా షెడ్యూల్‌లోనే బాలయ్య రెండో పాత్రకు సంబంధించిన ఒక భారీ ట్విస్ట్ కూడా రివీల్ అవుతుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నారు. బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. గతంలో 'గౌతమిపుత్ర శాతకర్ణి' షూటింగ్ కూడా జార్జియాలో జరిగింది. ఇప్పుడు 'అఖండ 2' వంటి భారీ పాన్ ఇండియా చిత్రానికి కూడా అదే లొకేషన్ ఎంచుకోవడంతో, విజువల్స్ అద్భుతంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.








# ఆయన కొడుకొచ్చాడని చెప్పు

## 'భైరవం' విడుదల రోజున మంచు మనోజ్ ఎమోషనల్ పోస్ట్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం భైరవం. మంచు మనోజ్, నారా రోహిత్ కీలక పాత్రల్లో కనిపించారు. తమిళంలో సూపర్ హిట్టైన 'గరుడన్' చిత్రానికి ఇది రీమేక్‌గా వచ్చింది. 'నాంది', 'ఉగ్రం' వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన విజయ్ కనకమేడల ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధా మోహన్ ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమా సమ్మర్ కానుకగా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా నేడు విడుదల కాగా.. ఈ సందర్భంగా మంచు మనోజ్ ఆసక్తికర పోస్ట్‌ను పెట్టాడు. ఈ సినిమాకు మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ రావడంతో ఆనందంలో ఉన్న మంచు మనోజ్ ఒక ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకున్నాడు. తన తండ్రి మోహన్ బాబు పెద్ద రాయుడు ఫొటోను తీసుకుని పక్కన భైరవంలోని తన గజపతి పాత్ర ఫొటోను ఎడిట్ చేసి పెట్టాడు. దీనికి 'ఆయన కొడుకు వచ్చాడని చెప్పు' అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. మరోవైపు భైరవం సినిమా చూసిన ప్రేక్షకులు మంచు మనోజ్ కమ్ బ్యాక్ ఇచ్చాడంటూ కామెంట్స్ చేస్తున్నారు. దాదాపు ఏడేళ్ల తర్వాత మనోజ్ మంచి హిట్టు కొట్టాడంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌లో పాల్గొన్న నటి



అర్చనా సింగ్... తెలుగు ప్రేక్షకులకు ఈ పేరు కొత్తగా అనిపించినా, కన్నడ, తమిళ, మలయాళ చిత్ర పరిశ్రమల్లో ఆమె ఓ సుపరిచిత నటి. కన్నడలో కాంతామణిగా పేరొందిన అర్చనా, ఇటీవల హిమాలయాల్లోని "ఎవరెస్ట్ బేస్ క్యాంప్" సాహస యాత్రలో పాల్గొని తన ధైర్యాన్ని చాటింది. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనేదే తన లక్ష్యమని చెప్పకనే చెప్పింది. ఎం.బి.ఏ. పట్టభద్రురాలైన అర్చనా, సినిమా అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే, "విప్రో", "ఐ.టి.సి. గ్రూప్ ఆఫ్ హోటల్స్", "కింగ్ ఫిషర్", "జెట్ ఎయిర్‌లైన్స్" వంటి ప్రముఖ సంస్థల్లో ఎయిర్ హోస్టెస్‌గా పనిచేసింది. కన్నడ, తమిళ చిత్రాల్లో నటించిన ఈ అందాల నటి, తెలుగులో "దమయంతి – కౌశిక్ వర్మ" చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం "మై ఫాదర్ – మై హీరో" అనే చిత్రంతో మలయాళంలో అరంగేట్రం చేస్తోంది, ఈ చిత్రం ఇంగ్లీష్‌లోనూ రూపొందుతోంది. శాస్త్రీయ నృత్యంలో నైపుణ్యం కలిగిన అర్చనా, సమయం దొరికినప్పుడల్లా నృత్య ప్రదర్శనలు కూడా ఇస్తుంది. కన్నడ, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్‌లలో స్వీయవంతంగా మాట్లాడే ఆమె, తెలుగు, తమిళ భాషల్లోనూ పట్టు సాధించింది. ๐

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.